


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 119 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 09-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని తానే నిలిపివేశానన్న డొనాల్డ్ ట్రంప్

వాణిజ్యం ఆపేస్తాననే బెదిరింపుతోనే ఇది సాధ్యమైందని వెల్లడి

ట్రంప్ వాదనలకు ఊహించని విధంగా మద్దతు పలికిన రష్యా



భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో తాను జోక్యం చేసుకుని అణు యుద్ధం సంభవించకుండా మిగతా 2లో

## 400 డ్రోన్లు, 40 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడికి దిగింది. ఏకంగా 400 డ్రోన్లు, 40 క్షిపణులను ప్రయోగించి, అతిపెద్ద దాడికి పాల్పడింది.

ఈ దాడి దేశమంతటినీ ప్రభావితం చేసిందని, లెక్కలేనంత మంది గాయపడ్డారని, వందలాదిమంది శిథిలాల కింద చిక్కుకున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు.




## ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరఫరా



- 72 శాతం మంది లబ్ధిదారులకు విజయవంతంగా పంపిణీ చేశామన్న మంత్రి
- రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో గొప్ప మైలురాయిగా పేర్కొన్న నాదెండ్ల
- వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవ
- ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడి

రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి

## నాయకులపై విచారణ తర్వాతే తెదేపాలో చేరికలు

**పార్టీలోకి వచ్చేవారిపై పూర్తిస్థాయి విచారణ తప్పనిసరి**

కొత్తగా పార్టీలో చేరికలపై టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు

టీడీపీలో కొత్త చేరికలపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచనలు

సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే ఈ మార్పులని వెల్లడి



అమరావతి: పార్టీలో చేరికలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మిగతా 2లో

## రైతుల గోడు పట్టదా?

**సిండికేట్‌గా మారిన పొగాకు కంపెనీలు**

రాష్ట్రంలో పొగాకు పండించిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు.

కొనుగోలు చేసే వారు లేక పొగాకు రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



తాడేపల్లి: రాష్ట్రంలో పొగాకు పండించిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు చేసే వారు లేక మిగతా 2లో

## పదేళ్లు పగ్గాలివ్వండి

**తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా కర్తవ్యం**

**ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం**

**మహిళలను కోటీశ్వరులను చేసేలా ప్రణాళిక**

**బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం చట్టం తెచ్చాం**




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలను కోటీశ్వరులను చేసే బృహత్తర కార్యక్రమం చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ. 21 వేల కోట్ల మేర బ్యాంకు లింకేజీ రుణాలతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలల నిర్వహణను ఆడబిడ్డల చేతిలో పెట్టామన్నారు. ప్రజాపాలనలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని

- బీఆర్ఎస్ కాదు.. అది భారత దెయ్యాల పార్టీ
- దెయ్యాలు ఉన్నాయన్న ఇంటిబిడ్డ ప్రశ్నకు ఆ నాయకుడు సమాధానం చెప్పట్లేదు
- ఒక్క నోటీసు ఇస్తేనే ఆగమాగం అయితుండు
- తిర్మలాపురం సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ఆలేరు నియోజకవర్గంలో రూ. 1,051.45 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కాంగ్రెస్ పార్టీకి పదేళ్లు పాలించే అధికారం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.
- తెలంగాణను అన్నివిధాలా అభివృద్ధి చేసి తీరుతామని ఆయన చెప్పారు.
- 'బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొడతానని ఆనాడు తొడగొట్టి చెప్పి పట్టు పట్టినం.. పడగొట్టినం.

కాంగ్రెస్ పార్టీకి పదేళ్లు పాలించే అధికారం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణను అన్నివిధాలా అభివృద్ధి చేసి తీరుతామని ఆయన చెప్పారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొడతానని ఆనాడు తొడగొట్టి చెప్పి పట్టు పట్టినం.. మిగతా 2లో

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీవి నాటకాలు

పదేళ్ల కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలకు పెద్దపీట కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు హరీశ్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఆయన హాజరయ్యారు.



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకు హరీశ్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఆయన హాజరయ్యారు. మిగతా 2లో

## కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ ఫ్యామిలీని బీజేపీ కాపాడే ప్రయత్నం



- బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కు పట్టిన గతే కేసీఆర్ కు పడుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.
- కాళేశ్వరం అవినీతి నుంచి కేసీఆర్ కుటుంబాన్ని బయటపడేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని ఆరోపించారు.

బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కు పట్టిన గతే కేసీఆర్ కు పడుతుందని మిగతా 2లో

## రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని కాలేజీలపై చూపిస్తారా?



- రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు పెరిగిపోయామని.. బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు.
- అందుకు నిదర్శనమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేతేనన్నారు. మిగతా 2లో

## ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారో నా దగ్గర సమాచారం ఉంది'

**పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం**

**కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై 12న రాష్ట్రవ్యాప్త విజయోత్సవ ర్యాలీలు**

- అదే రోజు అమరావతిలో ఎన్డీయే నేతలు, అధికారులతో సీఎం సమీక్ష
- తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం
- ఏపీ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే.
- ఇప్పటికే ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పలు సంస్కరణలు కూడా తీసుకొచ్చింది.
- రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.
- తెదేపా నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

ఏపీ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి మిగతా 2లో



## ఈ నెల 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ఈ ప్రాజెక్టుతో గోదావరి పర్యాటక ప్రాంతాల్లో కొత్త సొబగులు
- పవిత్ర గోదావరి పుష్కరాల్లోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్న మంత్రి దుర్గేశ్ మిగతా 2లో

అఖండ భూమి

సోమవారం 09-06-2025

# నరేంద్ర మోడీ నరమేధాన్ని ఆపాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### కొండ బానేష్.

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు.




**బెల్లంపల్లి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలోకొండూ బానేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేయాలి 2026 మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఫాసిస్టు చర్యల్లో భాగమేనని ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటివరకు 540 మందిని చట్ట విరుద్ధంగా హత్య చేశారని ఆపరేషన్ కగార్ మూలంగా మృతుల్లో ఆదివాసీ లు ఎక్కువగా ఉన్నారని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్కడి ప్రజలు భయానక స్థితిలో జీవనం కొనసాగించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడ్డాయని ప్రాథమిక హక్కులు కోల్పోతున్నారని తక్షణమే న్యాయ విచారణ చేపట్టాలని,ఈచట్ట విరుద్ధ హత్యలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కొనసాగించడం దుర్మార్గమని రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేయాలని ఆ ప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన సాగుతుందని శత్రు దేశాలపై యుద్ధం చేసినట్లు మధ్య భారతంలో భారత పౌరులపై యుద్ధం చేయడం సరికాదని ఉగ్రవాద సంస్థలలో గత ప్రభుత్వాలు చర్యలు జరిపాయని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని వామపక్ష,లౌకిక,ప్రజాతంత్ర ప్రజాస్వామ్య శక్తులు,ప్రజా సంఘాలు ప్రజలు చర్చలు చేయాలని కోరుతున్నారన్నారు.ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయలేకపోవడం విచారకరమని,శాంతి చర్చల కమిటీ 10 వామపక్ష పార్టీలు,లౌకిక శక్తుల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో వివిధ రూపాలలో సభలు,సమావేశాలు జరపాలని,ఈనెల 14న హైదరాబాదులో ధర్నాకార్యక్రమాన్ని చేపట్టాలని, వీటన్నింటిని జయప్రదం చేయాలని మేధావులు బుద్ధి జీవులు పాల్గొనాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి,మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,కంబాల చందు, మీసాల సన్యాసి,గజ్జల వెంకన్న,చీకటి భీమేష్,శాలిగామ రాగులయ్య,కొండు సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు...

# కలగంటి కలగంటి ఈశ్వరా











## కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు... కనుమరుగవుతున్న వయ్యా...

## సీఎం కండ్లు కప్పి మాయం... సాక్ష్యాలతో బట్టబయలు...

## దరఖాస్తు చేసుకున్న పేదోళ్ల ఇల్లు అంతర్గతంగా మాయం... ఓ మహిళ..

## ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారు...

**హైదరాబాదు జూన్ 9 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** కేబి రాజు: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజల కోసం ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ 33 జిల్లాలలో క్యాంపులు ఏర్పాటు చేశారు, 17 నెలలు కావస్తున్నా అవి అర్హులైన నిరుపేదలకు దక్కనీయకుండా కొంతమంది మధ్య దళారీలు అదే పార్టీకి చెందిన ఓ మహిళ అతి చాకచక్యంగా వ్యవహరించి కొల్లూరు గ్రామపంచాయతీ పటాన్ చెరువు నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లాలో ఈ సమస్య నెలకొంది, గత కొన్ని నెలల నుండి అర్హులైన నిరుపేదలు మాకు ఇండ్లు ఎందుకు రావడం లేదని కండ్లు కాయలు కాసేలా ఎదురుచూపులు చూశారు, కానీ ఏ దరఖాస్తు పెట్టుకోకుండా అంతర్గంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, లకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా 10 లక్షల నుండి 25 లక్షల వరకు కొల్లూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు విక్రయించినట్లు సమాచారం, అందింది ఈ మేరకు అఖండవ్యం భూమి న్యూస్ ప్రతినిధి గతంలో టిఆర్ఎస్ ఆ తర్వాత కాంగ్రెస్ ఇలా పార్టీలు మార్చి ప్రభుత్వ ఇండ్లను అర్హులైన లబ్ధిదారుల దగ్గర పర్సంటేజీల కు అలవాటు పడి కొనుగోలు చేసి విక్రయం చేసి ఈమె వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలిసింది, ఈ వ్యవహారం చిన్నగా ప్రింట్ మీడియా దృష్టికి రాగా ఆమె వాయిస్ మాట్లాడిన మాటలు రికార్డింగ్ లో బయటపడ్డాయి, ఈ వ్యవహారాన్ని చూస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమే అంతర్గతంగా వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి, 17 నెలలు అయినా గాని నేటి వరకు అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రజలు తిట్టుకుంటున్నా రేవంత్ రెడ్డి ముఖం చాటేసుకుంటున్నారు, ఈయన ఇలాగే వైఖరి మారిస్తే కెసిఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం అమ్మకాళ్ళకే సరిపోతుందని స్పష్టంగా చెప్పవచ్చు, ఇండ్లు అమ్ముకుంటున్న ఒక మహిళను గుర్తుపట్టలేని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు లోకల్ లీడర్లు. ఎందుకు ఉన్నారు అర్థం కావడం లేకపోయింది. ఈ వ్యవహారాన్ని మీడియా బట్టబయలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మహిళకు ఎలాంటి శిక్ష వేస్తుందో. వేచి చూడాల్సిందే.

# బెల్లంపల్లి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ పర్యావరణ దినోత్సవ వేడుకలు









**బెల్లంపల్లి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దారా కళ్యాణి అధ్యక్షతన ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో చేయవలసిన కార్యక్రమాలపై కార్యాశాల మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీ దేవి,సంఘటన సంరక్షణ ప్రబారి జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి,సంఘటన సహా ఇన్చార్జి మాసు రజినీ వారితో పాటు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ లు విచ్చేయడం జరిగింది.అలాగే పట్టణ అధ్యక్షురాలు ధార కల్యాణి సమక్షంలో పట్టణ కమిటీ ప్రకటించడం జరిగింది. పట్టణ ప్రధాన కార్యదర్శిగా కునురాజుల అరవింద్,పట్టణ ఉపాధ్యక్షులుగా సల్లం సుమలత,ఉప్పులేటి స్రవంతి, బసబోయిన యుగేందర్,గాండ్ల మహేష్,పట్టణ కార్యదర్శులుగా గంధం అనిల్, ఇల్లందుల ఊహ ప్రసన్న,గొడిసెల రాజశేఖర్,కోశాధికారి సంతోష్ అగర్వాల్ లను ప్రకటించడం జరిగింది.వారితో పాటు45.మొత్తం 43.మంది కమిటీ సభ్యులను ప్రకటించడం జరిగింది. తదుపరి పహల్గా%శీ% ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం,పాకిస్తాన్ గడ్డపై ఉన్న 11.ఉగ్ర శిబిరాలను అది పాక్ మిలటరీ స్థావరాలకు సామాన్య ప్రజానీకానికి హాని తలపెట్టకుండా అత్యంత ఖచ్చితత్వంలో ధ్వంసం చేయడం ఉగ్ర దాడికి పాల్పడిన వారికి ఊహించని రీతిలో జవాబు ఇస్తామన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలను ప్రదబింబిస్తుంది,గతంలో సర్జికల్ స్ట్రైక్ బాలాకోట్ వైమాలిక దాడుల సందర్భంలో శత్రువు గడ్డపైకి వెళ్లి ఉగ్రవాదులను మట్టుపెడితే ఈసారి సరిహద్దులు దాటకుండానే బుద్ధి చెప్పడం విశేషం తమ గడ్డపైన ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడాన్ని జీర్ణించుకోలేక పాకిస్తాన్ గుడులు బడులు ఆసుపత్రులు సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకొని విచక్షణారహితంగా దాడులకు పాల్పడింది,అయితే మన బలగాలు పాకిస్తాన్ దాడులను సమర్థంగా అడ్డుకున్నాయి అంతేకాక ప్రతిదాడిలో పలు కీలకమైనటువంటి వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. దీంతో పాకిస్తాన్ మోకాళ్లపై నిలబడి యుద్ధ విరమణ కోసం వేడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.ఈ ఆపరేషన్ లో భారత సైన్యం ప్రదర్శించిన శౌర్య పరాక్రమాలు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి.ఈ ఆపరేషన్ వెనుక ఉన్న వ్యూహం,వేగం,ప్రత్యేకించి భారత జవాన్ల ధైర్యం మన దేశగౌరవాన్ని ఇనుమడింపజేసింది భారత ప్రతిష్టను పెంచేలా ఈ ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన మన సైనికులకు జేజేలు,భారతసైన్యానికి స్వేచ్ఛనిచ్చి వెన్నుదన్నుగా ఉండి ఆపరేషన్ సాఫల్యానికి మార్గదర్శిడిగా నిలిచిన ఉగ్రవాదానికి దీటైన జవాబు ఇస్తామన్న దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి బెల్లంపల్లి పట్టణ కమిటీ ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్,తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,సీనియర్ నాయకులు గంపల చంద్రమౌళి,జిదుల రాములు,ఏల్పుల రాజయ్య,చింతకింది లావణ్య,షేక్ గౌస్ బాబా,ఎర్రోజు శ్రీనివాస్, పుల్లే ప్రశాంత్,పుల్లూరి రాము,తోటపల్లి ఓం సాయి,కోదాటి కళావతి,సూరజ్, అల్లకాటి మహేష్,కార్యకర్తలు నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# గూడు లేని ప్రతి ఒక్క దరఖాస్తు దారుడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ఉండడానికి గూడు లేని ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే కట్టిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలో నీ ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణాన్ని పరిశీలించి అనంతరం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ముగ్గువేసి ప్రారంభించారు రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టించి హామీలను అమలు చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ దళితుల ఇంటి పార్టీ కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది అని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి అని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గానికి 302మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం అన్నారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం అన్నారు.200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించడంతోపాటు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ సిఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, దోమకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అబ్రబోయిన స్వామి, తీగల తిరుమల గౌడ్, మాజీ సి డి సి చైర్మన్ ఐరేని నర్సయ్య, సీతారాం మధు, నల్లపు అంజలి శ్రీనివాస్, కదిరి గోపాల్ రెడ్డి, అండం శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, షమ్మీ,, నిమ్మ బాల్ రాజ్, నాగారపు రాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలకై అనుమతి కోసం వినతి పత్రం ఇచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** బీబీపేట మండలంలోని జనగామ మర్రి వద్ద కూడలిలో చత్రపతి శివాజీ, మహారాజ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్, మహాత్మ పూలే యొక్క విగ్రహాలకు అనుమతి ఇప్పించగలరని జనగామ అంబేద్కర్ సంఘం సభ్యులు బిబిపేట మండల కమిటీ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ లకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, పరకాల రవి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆకుల బాబు, బెల్లె రాజబాబు, పాత స్వామి, జనగామ గణేష్, ఆకుల దయాకర్, పాత అశోక్, దినేష్, నర్మల్ రామచంద్రం, నాని, పాత గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు స్వష్ఠ హక్కులు కల్పించాలి

## ప్రభుత్వ సలహాదారుకు వినతి పత్రం ఇచ్చిన జనగామ గ్రామస్తులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** అసైన్డ్ భూములకు శాశ్వతమైన హక్కులు కల్పించాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని బీబీపేట మండలం జనగామ గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి పేట గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ నీ కలిసి అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు లేకపోవడంతో భూ యజమానులు తమ భూమి ఎప్పుడు ప్రభుత్వం తీసుకుంటుందోనని మదన పడుతున్నారని అందుకోసం అసైన్మెంట్ భూములకు స్వాస్థ్యకులు కల్పించాలని కోరుతున్నామని జనగామ గ్రామానికి చెందిన పాత స్వామి, పాత రాములు, పాత గోపి తదితరులు షబ్బీర్ అలికి వినతిపత్రం అందజేశారు.

# బాబాపూర్ లో మృగశిర (మిరుగు) సందడి



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో మృగశిర కార్తె (మిరుగు) ప్రవేశించిన సందర్భంగా ఆదివారం స్థానిక మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల మార్కెట్ సందడిగా కొనసాగింది. మిరుగు నాడు చేపలు తినడం సనాతనంగా వస్తోంది. దీని వెనుక ఆరోగ్య రహస్యం కూడా ఉంది. దీర్ఘకాలికంగా ఉబ్బస వ్యాధి (అస్తమా,దమ్ము) తో బాధ పడుతున్న రోగులు చేపలు తింటే ఆరోగ్యం కుదుట పడుతుందని విశ్వసిస్తారు. అంతేగాకుండా వ్యవసాయ సేద్యం చేసే రైతులు,వ్యవసాయ కార్మికులు, చేపల ప్రియులు చేపలు కొనుగోలు చేశారు. ఇతర రోజులలో ఏ రోజు తినకున్నా విరుగునాడు మాత్రం చేపలు తినడం ఆరోగ్య ప్రదాయినిగా భావిస్తారు. తద్వారా చేపల అమ్మకం దారులు, కొనుగోలుదారులతో బాబాపూర్ గ్రామంలో చేపల మార్కెట్ సందడి నెలకొంది. స్థానిక బాబాపూర్ గ్రామ వాసులే కాకుండా ఇరుగు పొరుగు గ్రామాల వారు సైతం బాబాపూర్ చేపల మార్కెట్ లో చేపలు కొనుగోలు చేశారు. స్థానిక మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు యెల్లుల్ల భాగ్య, కార్యదర్శి యెల్లుల్ల రాధిక, ఉపాధ్యక్షురాలు యెల్లుల్ల రుక్మిణి, డైరెక్టర్లు అను, లత, లక్ష్మీ, ప్రమీల, సాయమ్మ, అనూష కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. చాపల మార్కెట్ కి వచ్చిన ప్రతి ఒప్పులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది

# అక్షర యోధునికి అశ్రునివాళులు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం అఖండ భూమి న్యూస్(08 జూన్):** పత్రికా ప్రపంచంలో ఒక వెలుగు వెలిగిన అకుంఠిత కార్యదీక్షా తత్పరుడు చెరుకూరి రామోజీరావు గారి ప్రథమ వర్ధంతిని భీంగల్ పట్టణానికి చెందిన కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ పాత్రికేయుడు, ప్రముఖ కవి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ రామోజీరావు తెలుగు వారు గర్వించదగిన గొప్ప వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షర యోధుడు, ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మ విభూషణ్ రామోజీరావు అని కొనియాడారు. 1974లో ఈనాడు పత్రికను స్థాపించి పత్రికా ప్రమాణాల్ని కాపాడిన నిఖార్సైన సంపాదకుడు, ఎందరినో జర్నలిస్టులుగా తీర్చిదిద్దిన మహా యోధుడు అని అన్నారు.

# “మీరే ఆలోచించండి”



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రులు తమ పిల్లలమీద ఎన్నెన్నో ఆశలు పెంచుకొని ఎన్నో ఊహలను ప్రోగుచేసుకొని కళ్ళల్లో ఎన్నో కలలను నింపుకొని మనసునిండా కోరికల కోలాహలమే. బడికి వేసినప్పటినుంచి తమ భవిష్యత్తుకు ముడివేసుకొని ఆశల అలల వలల స్పందనలు ఇదే నేటి తల్లిదండ్రుల మంత్రం సమాజంలో నడుస్తున్న తీరు స్వేచ్ఛను చంపేసి ఆటపాటలను అంతం చేసి ఉరుకుపరుగులను పాతరేస్తున్నారు. మానసికంగా శారీరకంగా కుంగిపోతున్నా పిల్లలు ఆ చదువులను అందుకోలేక ఆఎత్తులకు ఎక్కలేక ఎన్నో లొసగులతో మానసిక వత్తిళ్లకు లోనవుతున్నారు. తరలి వెళ్ళుచున్న ఆశయాల అస్తులను పరుగెత్తి పట్టుకో చూపించు నీశక్తి మీరు తెచ్చే ఫలితం మాకే సొంతం. కదులుతున్న కాలాన్ని వెంబడించు మా ఆశల ఆలోచనాలకు పాత్రులుకండి. ఎన్నెన్నో పొందడానికి మరెన్నో అందుకోవడానికి పిలల్ని అడ్డుపెట్టుకుని ఆశల నిచ్చెనలు వేస్తారు. తల్లిదండ్రులే పిల్లలకు భూతం మోయలేని చదువుల మోతతో ఆ చిన్ని హృదయాలను గాయం చేస్తున్నారు. ఉగ్గుపాలను తాపి అవే పాలను కక్కిస్తారు. ఇష్టంలేని చదువుతో కష్టాన్ని తెప్పిస్తారు. నేటితల్లిదండ్రులు గురువులై దారిచూపి వారే దారి దోపిడి చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆశల నిషాలో ఉంటూ మొగ్గలాంటి పసిపిల్లల్ని బలి చేస్తున్నారు. ప్రేమకు ఆప్యాయతకి దూరమై పిల్లల పాలిట రాక్షసులుగా ప్రవర్తిస్తున్నారు. అనుకున్న ఊహలు తారుమారు అయితే తట్టుకోలేరు కన్న ప్రేమ చివరికి ఓ ప్రశ్నర్థకంగా మిగులుతుంది పిల్లలమీదపెట్టుకున్న విశ్వాసం విషంగా మారుతుంది! పిల్లలమీద ఎన్ని కసరత్తులో ఎన్నెన్ని సర్వేలో ఇది జనంలో జరుగుతున్న ఘనమైన వాస్తవం. ప్రేమను పెంచుకోవలసిన తల్లిదండ్రులే చదువుల కొరకు ప్రేమనుదూరముంచి పిల్లల్లో ఓరకమైన ప్రేమానుబంధం దూరమవుతుంది. పిల్లలపై ఉరుకు పరుగులు వద్దు. మీ ప్రతి రూపాలు లేత రెక్కలు ఇప్పుడిప్పుడే వికసిస్తున్న మెదడు మీ పేగును తెంచుకొని పుట్టినవారు. మీ నెపం కొరకు ప్రేమను చంపొద్దు. మీ ఒత్తిళ్లకు చిన్న మెదడు చిట్లి పోతుంది. తల్లిదండ్రులారా ఆలోచించండి!

# జన గణనలో కుల గణన-పారదర్శకత ఎలా?..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 30,2025 న తీసుకున్నటువంటి రాబోయే జనగణలో కులగణన నిర్ణయం యావత్ భారతాన్ని సంభ్రమాశ్చర్యములకు గురిచేసింది .ఇది ఓబీసీ ల చిరకాల డిమాండ్. నిజానికి ఇది వెనుక బడిన,అత్యంత వెనుక బడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించ బోతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.భారతదేశంలో కులము, మతము, రిజర్వేషన్లు అత్యంత సున్నితమైన, బావోద్వేగముతో కూడుకున్న అంశాలు. స్వాతంత్ర భారతంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మొదటి ప్రయత్నం. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి కులగణన జరిగింది. కానీ స్వతంత్ర భారతదేశంలో కారణాలు ఏవైనా 1951 నుంచి నేటి వరకు సెన్సెస్ లో కులగణన జరగలేదు. కేవలం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించినటువంటి లెక్కలు మాత్రమే సేకరించడం జరిగింది. మరి ఇది నేడు దేశ వ్యాప్త ఓబీసీల ఉద్యమ విజయమా లేదా ఇతరత్రా రాజకీయ కారణాల వలన అనే విషయలను ప్రక్కనపెడితే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం శుభసూచకం, ఇది మరో సామాజిక విప్లవంనకు నాంది పలక బోతుంది అనేది వాస్తవం. నిన్నటి వరకు జన గణన లో కుల గణన పై అనేక విష ప్రచారాలు జరిగినాయి. కులగణన జరిపితే హిందూ సమాజం విభజింపబడుతుందని, దేశ సమైక్యతకు, సమగ్రతకు భంగం కలుగుతుందని, కులం అనేది విదేశీ భావనని, ఏక్ హై తో సేఫ్ హై అని, కుల గణనను కోరేవారు దేశ ద్రోహులని, కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రములో ఒక్కో విధంగా వర్గీకరణ చేయ బడ్డాయని, కాబట్టి కుల గణన చేయడం అసాధ్యమని, పరిపాలన రీత్యా సాధ్యం కాదని రకరకాలుగా ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు నిర్ణయం జరిగిపోయింది. కాబట్టి అవన్నీ ఇప్పుడు అప్రస్తుతం. ఇప్పుడు మన ముందున్నటువంటి కర్తవ్యం ఈ జరగబోయే కులగణన ఏ విధంగా ఉండాలి, ఎంత పారదర్శకంగా ఉండాలి, ఎంత విశ్వసనీయత తో ఉండాలి. రేపు రాబోయే కాలంలో దేశం ఎదురుకుంటున్న అనేక సమస్యలకు ఎలా పరిష్కారం సూచిం బోతుంది అనేది ముఖ్య మైన ప్రశ్న. 2011లో ఉన్న కేంద్ర ప్రభుత్వంలాగా ఏవో కుంటుసాకులు చెప్పి మళ్లీ ఈ జనగణనలో కులగణన జరుపకుండా, వాయిదా వేయకుండా, ఇప్పుడున్న ప్రభుత్వం తన నిర్ణయం మీద నిలబడాలి. ప్రజలు కూడా మరొకసారి మోసగించబడకుండా తగు జాగరూకతతో ఉండాలి. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షి గా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ మేము జనగణనలో కులగణన చేయము, దాని కొరకు ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కుల గణన చేస్తామని చెప్పి ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సస్ చేసి ఆ రిపోర్టు కూడా బయట పెట్టలేక పోయింది. తర్వాత ఆ సెన్సస్ లో తప్పులు ఉన్నాయని చేతులు దులుపి వేసుకుని, ఆ రిపోర్ట్ ను బుట్ట దాఖలు చేయటం జరిగింది. ఐదువేల కోట్ల ప్రజాధనం వృధా అయ్యింది. ఆపరేషన్ విజయ వంతమైంది కానీ రోగి చనిపోయినట్టుగా ఉంది ఈ ఉదంతం. ఈసారి కేంద్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఈ జనగణనలో కులగణని చిత్తశుద్ధితో చేయాలి. ముఖ్యంగా గత అనుభవాల దృష్ట్యా కుల గణన పారదర్శకతో, నిజాయితీ తో జరపాలి. అప్పుడే అది అందరికీ ఆమోద యోగ్యంగా , ప్రయోజన కారిగా ఉంటుంది. మొదట ఈ కుల గణన అనేది సెన్సస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోనే జరగాలి. గతంలో సోషియో ఎకానమిక్,కుల గణన చేసినప్పుడు గ్రామీణ ప్రాంతంలో రూరల్ డెవలప్మెంట్ శాఖ వారు ,పట్టణ ప్రాంతంలో అర్బన్ డెవలప్మెంట్ శాఖ వాళ్ళు చేయడంతో వీరికీ ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ ఒక తప్పుల తడకగా, ఒక ప్రహసనముగా మారింది. సెన్సెస్ డిపార్ట్మెంట్ లో శిక్షణ పొందిన అధికారులు ఉంటారు. సంపూర్ణ పర్య వేక్షణ ఉంటుంది. వారికి గత అనుభవం ఉంటుంది. జన గణనలో వారు ప్రొఫెషనల్స్ కాబట్టి ఆ డిపార్ట్మెంట్ ద్వారా జరిగితేనే సెన్సస్ కు న్యాయం జరుగుతుంది. ఒక విశ్వసనీయత ఉంటుంది .డాటా ఖచ్చితత్వం ఉంటుంది. రెండవది ఇది జనగణనలో భాగంగా ఉండాలి కానీ మళ్లీ దీని కొరకు సెపరేట్ ఫారం ఉండ కూడదు, లేనట్లయితే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. మూడోది ఈ సెన్సెస్ లో కులగణన జరుగుతుంది కాబట్టి అన్ని కులాల లెక్కలు తీయాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే తీయడానికి కాదు. దేశంలో అన్ని కులాల లెక్కలు తీయాలి, అదే విధంగా ముస్లింలలో క్రిస్టియన్స్ లో ఉన్నటువంటి కులాల లెక్కలు కూడా గణించ వలసిన అవసరం ఉంది. నాలుగోది ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. లేనట్లయితే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులంను ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు కొన్ని ప్రాంతాల్లో ధోబి అని పిలుస్తారు. కాబట్టి వీరందరిని ఒకే కోడ్ నంబర్ లోకి తీసుకొచ్చినట్టయితే కులాల లెక్కలు మనకు కరెక్ట్ గా వస్తాయి. అలాగే ఓసి కులాలకు కూడా కోడ్ నంబర్ ఇవ్వాలి. రాష్ట్రాలవారీగా కులాల లిస్టులను తయారుచేసి వాటికి కోడ్ నెంబర్ ఇచ్చి పేపర్ ప్రకటనలు ఇవ్వాలి. ప్రజల నుంచి అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరించాలి. తర్వాత తుది లిస్టును ప్రకటించాలి. తద్వారా పారదర్శకత పెరిగి కులాల లెక్కలు కరెక్ట్ గా వస్తాయి. కుల గణనకు సార్థకత వస్తుంది. అలాగే ముస్లిం, క్రిస్టియన్ మతంలోని కులాల క్రోడీకరణ జరగాలి. ఐదవది ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారం లో కాలం నెంబర్ 8 లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%ూా% లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టి అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%దీ% లొ తెగ వివరాలు చెప్పాలి. ఇప్పుడు ఇక్కడ బిసి లేదా ఓబీసీ అనే కాలం సృష్టించాలి, దాని క్రింద బీసీ మరియు ఓబీసీ అనే కాలంలు ఉండాలి. ఎందుకంటే ఉదాహరణకు తెలంగాణలో 134 కులాలు బీసీ లిస్టులో ఉన్నాయి, కాని కేంద్ర ఓబీసీ లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. మరి అక్కడ వ్యక్తి ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అని ప్రశ్న ఉద్భవిస్తుంది. రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 342%ూా%1 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్ ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రలు ఆర్టికల్ 342%ూా%3 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చును. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి.అక్కడ కూడ క్రింద కులాల లిస్ట్ కోడ్ నంబర్స్ తో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలంలు సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. ఆరవది ప్రస్తుత సెన్సస్ ఫార్మేట్ లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైనటువంటి డాటా పెద్దగా సేకరించడం లేదు. మరి కేవలం కులం డాటా సేకరించి భూమి, ఆర్థిక డాటా సేకరించకపోయినట్టయితే బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాడుతనమనేది తేట తెల్లం కాదు. కాబట్టి సెన్సెస్ కాలమ్స్ ను కొన్ని పెంచాలి. అప్పుడు సమగ్ర సమాచారాన్ని సేకరించిన వాళ్ళం అవుతాము. అదేవిధంగా ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్స్ సమాచారాన్ని సేకరించాలి. ఏ ఏ కాలంలను కలపాలనే దానిపైన ప్రజాభిప్రాయాన్ని కూడా స్వీకరించాలి. ఏడవది ఈ సెన్సస్ ను జాతీయ జనాభా రిజిస్టర్ కు లింక్ చేయకుండా ఉంటే మంచిది. లేనట్టయితే అనవసర రాజకీయాలకు దారితీసి డాటా సమగ్రతను దెబ్బ తీసే అవకాశం కలదు. ఎనిమిదవది సెన్సెస్ లో డాటా సేకరణ డిజిటల్ అదే విధంగా మాన్యువల్ గా కూడాజరగాలి. ఎందుకంటే కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ తక్కువ కాబట్టి మాన్యువల్ సెన్సస్ ఉపయుక్తం గా ఉంటుంది. తొమ్మిదవది సేకరించిన సమాచారం చాలా గోప్యంగా, భద్రంగా ఉంచాల్సినటువంటి అవసరం గలదు. అది వ్యక్తి ప్రైవసికి భంగం కలగకుండ భద్రపరచాలి. డేటా సెక్యూరిటీకి కావలసిన అన్ని చర్యలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనట్టయితే ఈ డాటా పైన ప్రజల విశ్వాసం సన్నగిల్లి విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ డాటాలో మార్పులు చేర్పులు చేసి కావలసిన వారి కులాల జనసంఖ్య పెంచినారనని విమర్శ కూడా వచ్చే అవకాశం ఉంటుంది. మాన్యువల్ డాటా ఎంట్రీ లో కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. పదోది సెన్సస్ అనేది సెన్సెస్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1948 ద్వారా జరుగుతుంది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జన గణన జరుగుతుంది కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాల్సిన అవసరం ఉంటే సవరించలి. అదేవిధంగా ఒక స్వతంత్ర సెన్సెస్ కమిషన్ వేసి ప్రజాభిప్రాయాన్ని సేకరించి తద్వారా ఫార్మేట్స్ ను రూపొందించి సెన్సెస్ చట్టములో కూడా కావాల్సిన మార్పులు,చేర్పులు చేసి ఈ కుల గణను చేసినట్లయితే మంచి ఫలితాలు రాగలవు. పదకొండవది భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలలో ఉదాహరణ కు %చీూా, చీఖీఎఔ%, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి చేపట్టే వ్యవసాయ సర్వే మొ,,వాటిలో కూడా ఓబీసీ కాలమ్స్ చేర్చి వివరాలు సేకరించాలి. పన్నెండోవది కేంద్ర ప్రభుత్వము తొందరగా షెడ్యూల్ ప్రకటించి మొదలే తగు ప్రచారాన్ని కల్పించాలి. కావాల్సిన బడ్జెట్, ఇతర ఏర్పాట్లు చేయాలి. ప్రజలను సమాయత్త పరచాలి. ప్రజలు కూడా సహకరించాలి,సెన్సస్ లో భాగస్వామ్యులు కావాలి. కులమనేది భారత దేశంలో ఒక వాస్తవికత. కులం ఎక్కడ ఉందో అక్కడ వివక్షత కూడా ఉంటుంది.అణచి వేత ఉంటుంది. అందుకే ఈ కుల గణన అనేది ఒక రోగ నిర్ధారణ పరికరం. రోగం సరిగా నిర్ధారించ బడితే చికిత్స సులభం. ఈ జనగణనలో కుల గణన ద్వారా భారతదేశం నేడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం కనుక్కోవచ్చు. ముఖ్యంగా ఓబీసీ రిజర్వేషన్స్ ను సమీక్షించ వచ్చును. ఓబీసీ ఉప వర్గీకరణ సులభతరమవుతుంది. జనాభా లెక్కల ఆధారంగా న్యాయ స్థానములకు కావాల్సిన, నిరూపించగల (%Empirical%) లెక్కించగల, (%quantifiable%) సమగ్ర సమాచారాన్ని అందించే అవకాశం ఉంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కూడా ఒక లాజికల్ ముగింపుకు తీసుకువచ్చే అవకాశం కలదు. అదేవిధంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో జరిగినటువంటి కుల సర్వేలో ఉన్నటువంటి లోపాలను కూడా సరిదిద్దవచ్చును. భారతదేశం నేడు ప్రపంచములో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కానీ మానవ అభివృద్ధి సూచికలో 130 వ ర్యాంకు కలిగినటువంటి దేశం. అందుకే ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్యా, ఆరోగ్యములో మన స్థానాన్ని మెరుగు పర్చుకోవచ్చును. ఈ దేశ సంపద, ఉత్పత్తి, పంపిణీలను తగువిధాన నిర్ణయాలతో సరి చేయవచ్చును. తద్వారా సామాజిక న్యాయం సమ్మిళిత అభివృద్ధి సాధ్యమైతుంది. అసమానతలు తగ్గి అగ్ర రాజ్యంగా మారుతుంది. సమగ్ర కుల గణనే భారత దేశానికి దిక్సూచి అవుతుంది. వెనుకబాటుతనము ముందుగా గుర్తించకపోతే దాన్ని పరిష్కరించ లేము. దాని కోసం కులాన్ని లెక్కించాలి.




## ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా...

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** చాముండేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఎప్పుడు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ గా పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, ధర్మకర్తలుగా నార్ల వెంకటేశం, నర్రాగుల ఎల్లయ్య, నిమ్మ రాజేశ్వరి, పులే బోయిన రమేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై సందర్భంగా మాట్లాడారు. దోమకొండ చాముండేశ్వరి ఆలయం మహిమగల దేవత అని ఆలయ అభివృద్ధి కోసం గతంలో ప్రభుత్వపరంగా, సొంత నిధులను సైతం అందించి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు మహంకాళి జాతరకు బోనాలు పెట్టుకునేందుకు షెడ్డు ఏర్పాటుకు కొంతమంది విరాళాధాతలతోపాటు తాను ప్రభుత్వ సహకారంతో పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు భక్తి మార్గంతో పాటు అందరికీ ఉపయోగపడే పనులను సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి చేయాలని అన్నారు. చాముండేశ్వరి ఆలయం ప్రస్తుతం ప్రభుత్వ దేవాదాయశాఖ ఆధీనంలో ఉంటుందని భక్తుల సౌకర్యం కోసం ఆలయంలో మరింత రూపురేఖలు మార్చుకోవాలని అన్నారు. అందరి కృషి ఉంటేనే ఆలయాల అభివృద్ధి తో పాటు గ్రామాల అభివృద్ధి ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు దోమకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం పున ప్రతిష్టాపనకు కవిత చేతుల మీదుగా విరాళం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని అయిలాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయం పున ప్రతిష్టాపనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఒక లక్ష ఒక వెయ్యి రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు మాట్లాడుతూ. ఆధ్యాత్మిక నిలయాలు ఆలయాలు వాటి పునర్నిర్మాణం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం తాను పుట్టి పెరిగిన గ్రామంలో గ్రామ అభివృద్ధితోపాటు ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్న ఎదురుగట్ల సంపత్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోకల చిన్న మల్లయ్య, మ్యకలకాడి రాములు, తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ భాస్కర్, సుర్ణ శంకర్ నాగయల బాలయ్య, తాడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పరపు వర్ష అనే విద్యార్థి సైనింగ్ స్టార్,అవార్డుకు ఎంపిక



**యర్రగొండపాలెం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు పదవ తరగతి ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించిన కొప్పరపు వర్ష అనే విద్యార్థినికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైనింగ్ స్టార్, అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డుకు ఎంపికైన వర్షను శనివారం యర్రగొండపాలెంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు స్కూల్ చైర్మన్ సంగాని రాజు అభినందించారు. ఈ సందర్భంగా వర్ష పదవ తరగతి ఫలితాలతో పాటుగా భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలని డైరెక్టర్ రామ కృష్ణ, శ్రీధర్ లు పేర్కొన్నారు. వర్ష కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 2015వ సంవత్సరంలో మొదటి అడ్మిషన్ పొంది పాఠశాలలో పదవ తరగతి వరకు చదువును పూర్తి చేసుకొని ఈ స్థాయికి ఎదగడం చాలా అభినందదాయకమని అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొప్పరపు వర్షకు రూ.20 వేలు నగదుతోతో పాటుగా ప్రతిభ పత్రాన్ని అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంగాని రాజు, డైరెక్టర్లు రామ కృష్ణ, శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ కృష్ణ, ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మృతి



**జి.మాడుగుల, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పిన్న కిల్తారు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పండ్లి. చిన్నరావు స్వల్ప కాలిక రోగంతో వైజాగ్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. మృతునికి, భార్య ముగ్గురు పిల్లలు కలరు. చిన్నారావు మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర విషాదం లోకి వెళ్ళిపోయారు. పలువురు ఉపాధ్యాయులు వారి కుటుంబానికి తమ సానుభూతి తెలిపారు. చిన్నారావు మృతి తో కుటుంభం అనాథ గా మిగిలిపోయింది.

## నలంద ఉన్నత పాఠశాలకు షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డ్స్




**యర్రగొండపాలెం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని నలంద ఉన్నత పాఠశాలలో 2024-2025 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు పోలేబోయిన లోకేష్, కొత్తపల్లి విక్రమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్ (ప్రతిభా అవార్డ్స్)లకు ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ మేకల పద్మజ, డైరెక్టర్ మేకల రామకృష్ణా రెడ్డిలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.తమ సంతోషాన్ని తెలిపారు. ప్రతి విద్యార్థి కృషి, పట్టుదలతో విద్యనభ్యసించినపుడు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సులభం అవుతుందని చెప్పారు. అట్టి వారికే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పాల్తేటి పెంటారావు






**వేపాడ జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ రచనతో సమసమాజ స్థాపనకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి చేశారని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పాల్తేటి పెంటారావు వ్యాఖ్యానించారు. మండలంలోని వీలుపర్తి పంచాయతీ వెల్దాం గ్రామంలో అంబేద్కర్ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం అసమానతలు రూపుమాపడాని కి అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు.అలాగే ప్రతి వ్యక్తి చదువుకోవాలని విద్యతోనే సమాజాన్ని అన్ని విధాలా మార్చడానికి సాధ్యం అవుతుందని అన్నారు.కావున అంబేద్కర్ ఏ ఒక్క జాతికి అంకితం కాదని అంబేద్కర్ అందరి వాడని నాడు ఆయన రచించిన రాజ్యాగం ద్వారా నే నేడు పురుషులతో పాటు స్త్రీలకు సమానత్వం లభించిందన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేసి ఘజమాల వేసి జోహార్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంటూ నినాదలతో హోరెత్తించారు. అనంతరం శిలాపలకం ప్రారంబిచారు. అలాగే సభ అనంతరం అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పాల్గొని స్వీకరించా రు.ఈ కార్యక్రమం లో భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి రవిసిద్దార్థ,బి.సి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నకెళ్ళ నాగమణి,మండల మాల మహానాడు అధ్యక్షులు దేబార్కి కిరణ్, గ్రామ సర్పంచ్ శానపతి లీలా అప్పారావు, మాజీ సర్పంచ్ గోకేడ సత్యం నాయుడు,గ్రామ పెద్దలు రావాడ వెంకటరావు, గోకేడ నాగభూషణం, అచ్చిం నాయుడు, పచ్చికూర సత్తబాబు,దళిత నాయకులు వసంత అప్పారావు, పతివాడ నాగభూషణం, గొల్ల ఈశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు గుమ్మాల రమణ, రాము, కే. కాశీ, తదితరులతో పాటు వీలుపర్తీ వెల్దాం గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ ఈఏపీసెట్ లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించిన చొప్పెల్ల విద్యార్థి దేగల అకీరానంద వినయ్ మల్లేష్ కుమార్



**ఆలమూరు, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం వెలువడిన ఏపీ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ %ఒ% ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈఏపీసెట్) ప్రవేశ పరీక్షా ఫలితాలలో చొప్పెల్లకు చెందిన దేగల అకీరానంద వినయ్ మల్లేష్ కుమార్ రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించాడు. విజయవాడ గోశాల శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ బైపీసీ అభ్యసిస్తున్న అకీరానంద రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించడం పట్ల అతని తల్లిదండ్రులు స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అకీరానంద తండ్రి శివప్రసాద్ రైస్ మిల్లు నడుపుతుండగా తల్లి వెంకటలక్ష్మి గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అన్న శేఖర్ ఐఐటి వారణాసిలో బీటెక్ చదువుతున్నాడు. సోదరి శ్రీదేవి విట్ లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ చదువుతున్నారు. నీట్ లో మంచి ర్యాంకు సాధించి కార్డియాలజిస్ట్ గా సేవలు అందించడమే తన లక్ష్యమని అకీరానంద తెలిపాడు

## చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర నేడు,రేపు తీర్థం




**ఆలమూరు, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఈ రోజు సోమవారం రాత్రి అత్యంత ఘనంగా జరపడానికి ఆలయకమిటీ వారు ఏర్పాట్లు చేసినారు. అలాగే రేపు మంగళవారం నాడు అమ్మవారి తీర్థం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం జేష్టమాసంలో నెలపొడుపు రోజు అమ్మవారి గరగని ఎత్తుతారు,పౌర్ణమి వరకు పదిహేను రోజుల పాటు అమ్మవారిని గరగ రూపంలో గ్రామోత్సవంగా ఊరేగింపుతో గ్రామస్థులకు అమ్మవారి దర్శనభాగ్యం.పౌర్ణమి ముందు రోజు అత్యంత ఘనంగా అమ్మ వారి జాతర,జాతర రోజు రాత్రి చిన్న పిల్లల్ని తీసుకువచ్చి ఆలయ ఆవరణలో వారిచే కాగడాలు వెలిగిస్తారు. పౌర్ణమి రోజు అమ్మవారి తీర్థ మహోత్సవం జరుగుతాది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుంటారని ఆలయ కమిటీవారు తెలిపారు.భారీ ఎత్తున ఎంతో ఘనంగా ఆలయ పునర్నిర్మాణం జరిగిన ఈ మొదటి సంవత్సరం జరిగే జాతర, తీర్థ మహోత్సవాలు.జాతర, తీర్థ మహోత్సవాలు జరిగే సమయంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఆలమూరు పోలీసు వారు ప్రతీ సంవత్సరం తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు అని భక్తులు, గ్రామస్థుల నమ్మకం.

## సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసిన పదో తరగతి 87 88 బ్యాచ్ విద్యార్థులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వం 1987 88 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం చేయాలనే నెపంతో ఆదివారం సరస్వతి అమ్మవారి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది పదవ తరగతి 1987 88 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానముకు వాహనాలు అందజేత





**శ్రీశైలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కెనర బ్యాంకు వారు శ్రీశైల దేవస్థానముకు బొలెరో మ్యాన్స్ సిరప్ -1, బొలెరో కంపేర్-1, వాహనాలను దేవస్థానముకు విరాళంగా అందజేశారు. ఈ మేరకు కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావుకు బ్యాంకు కర్నూల్ ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ సుశాంత్ కుమార్ వాహనాలను, వాటి సంభందించిన పత్రాలు అందజేయడం జరిగింది. ఈ రెండు వాహనాల విలువ సుమారు రూ.21.56 లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు, కెనర బ్యాంకు సీనియర్ మేనేజర్ వెంకటేష్ గౌడ్, కెనరా బ్యాంకు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ హనుమంత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు

అఖండ భూమి

సోమవారం 09-06-2025

# ప్రతి ఏటా డిఎస్సీ కన్నా ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి మిన్నా!

వైసీపీ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి" సుమ్మర్ల సూరిబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఏడాది డీఎస్సీ అనిరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం మంచిదే అయిన ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి సంగతి ఏంటని వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు ప్రశ్నించారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో సూరిబాబు మాట్లాడుతూ గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందేందుకు తక్షణమే జీవో నెంబర్ త్రీ ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రమంతా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసిన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించలేదు తెలపాలన్నారు. ఏజెన్సీప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయలేదని ఉద్దేశంతో గిరిజనులను చిన్నచూపు చూస్తుందన్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వము లో పేద మధ్యతరగతికి అనేక సంక్షేమ ఫలాలు పార్టీలు మతాలు కులం చూడకుండా అందరూ సమానత్వ భావనతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటింటా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేస్తామని ప్రజా వేదిక మాట్లాడిన కూటమి ప్రభుత్వం పెద్దలు నేటి వరకు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి సంక్షేమాన్ని ఇంటిముందుకే పంపిస్తే రని మూలనున్న ముసలమ్మ అయినా బటన్ నొక్కుతుందని ఆనాడు అన్నారని ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో బటన్ నొక్కడానికి ఎందుకు భయమేస్తుందని ప్రశ్నించారు. ఎన్నికలు హామీల్లో భాగంగా బటన్ నొక్కాలి కదా అని అన్నారు. మటన్ నొక్కి ఎందుకు నాయకులకు కాళీ లేదా లేక నాయకులు జేబుల్లోకి సొమ్ము పోతున్నాయా అని విమర్శించారు. సంక్షేమ పథకాలు అందించక పోయిన వెరిఫికేషన్ చేయడం మాత్రం ముమ్మరంగా సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అర్ అర్హత ఉన్న వారికి మాత్రమే సంక్షేమం అందించడం జరిగిందని ఇప్పుడు కొత్తగా చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన అన్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే ప్రజా సంక్షేమాన్ని అమలు చేయాలని లేకుంటే వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఎంతటి పోరాటానికైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు

# పన్నేండ్లుగా రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడుతున్న దాతలు



హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు శ్రీనుబాబు తిరుపతి లు.

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** రక్తదానం చేయ్యండి.. ప్రాణదాతలు కండి అనేందుకు ఈ ఇద్దరు హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులే నిదర్శం అంటున్నారు అందరు. గత పన్నెండేళ్ళు గా సేవా మార్గంలో ఉన్న హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులైన శ్రీనుబాబు, తిరుపతి లు శనివారం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అమ్మ హాస్పటల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని 12, వ సారి రక్తదానాన్ని అందించి అందరి మన్ననలను పొందారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే శ్రీనుబాబు రికార్డు అసిస్టెంట్ గా పనిచేయగా, తిరుపతి పాఠశాల వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహిస్తున్నట్టు హెల్పింగ్ హాండ్స్ సంఘ అధ్యక్షులు టి. మల్లేష్ తెలిపారు వైసిపి మండల అధ్యక్షులు మరియు డౌనూరు ఎంపీటీసీ బిడిజాన అప్పారావు ల సమక్షంలో వీరిని హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధుల బృందంతో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత పన్నెండుగా సేవా మార్గంలో ఉంటూ అనారోగ్య పరిస్థితికి చేరి ప్రాణపాయ స్థితిలో ఉన్న వారెందరికో ఆపదలో మేం ఉన్నాం అంటూ ముందుకు వస్తూ అత్యవసర వేళల్లో రక్త దానం చేసి ఆ దుకుంటున్నారు. నేటికీ 12 ఏళ్లుగా రక్తదానం చేస్తూ ప్రాణాలను కాపాడుతున్న ఇద్దరినీ బిడిజాన అప్పారావు, అధ్యక్షులు మల్లేష్ తో పాటు పలువురు సహోపాధ్యాయులు, హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. వీరి ఆదర్శ ప్రాయానికి మెచ్చుకుంటూ ఇప్పటికే పలువురు రక్తదానం చేస్తున్న ఈ హెల్పింగ్ హాండ్స్ సంఘానికి మరింత మంది యువకులు, సేవా పరులు ముందుకు వచ్చి ఇలాంటి రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, సంఘ అధ్యక్షులు మల్లేష్ లు కోరుతున్నారు.

# శ్రీశైల దేవస్థానంమాతృ మూర్థుల ప్రేమ యొక్క గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం



పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ ఫౌండర్ పామిడి నవీన్ కుమార్









**శ్రీశైలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం పరిధిలో కీర్తిశేషులు శ్రీమతి లక్ష్మీదేవి మాజీ మంత్రి మాజీ సి డబ్ల్యూ సి సభ్యురాలు జ్ఞాపకార్థం రామాలయ ఫౌండర్ ఢిల్లీ,మాతృదేవోభవ సత్సంగ్, పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ మరియు సంఘమిత్ర అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశైలం లోని వీర శైవ లింగాయత్ సత్రంలో జరిగిన సత్సంగ్ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన రామాలయ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి పూనమ్ మిశ్రాఢిల్లీ, పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్, ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృదేవోభవ సత్సంగ్ %ఒఒ.ఝ్‌తీబఎవజశీఎ్ష్మబ్ఞు.అఅ% వెబ్సైట్ ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షుడు %ఖ. దీ%.శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో గౌరవ అతిథులుగా హైటెక్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ తిరుపతి పాణిగ్రహ ని ధర్మకర్త విరుపాక్షస్వామి, పైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ ఫౌండర్ పామిడి నవీన్ కుమార్, స్థానిక %దీ జీూ% నాయకులు అరవింద్ రెడ్డి, ప్రొఫెసర్ %ఱ. ూ%. మిశ్రా పాల్గొన్నారు ఈ సందర్బంగా నవీన్కుమార్,పామిడి ని మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో నేటి యువత కు మాతృ మూర్థుల ప్రేమ యొక్క గొప్ప తనాన్ని విశ్వవ్యాప్తం గా ప్రచారం చేసి ప్రజలకు తెలియ జేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రామాలయ ఫౌండేషన్ చైర్మన్, పూనమ్, మిశ్రాఢిల్లీ,మాట్లాడుతూ భగవంతుడు కూడా ఒకతల్లి కొడుకే అని అటువంటి తల్లి త్యాగ మూర్తి అని మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని కొని యాడారు. ప్రొఫెసర్ %ఙూ% మిశ్రా మాట్లాడుతూ రామాలయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థుల కు ఆర్థిక సహాయం చేయనున్నట్లు తెలిపారు హై టెక్ ఇన్స్టిట్యూట్,చైర్మన్, తిరుపతి పాణిగ్రాహి మాట్లాడుతూ తమ డెంటల్ కాలేజ్ లలో ప్రతి సంవత్సరం మాతృదేవోభవ సత్సంగ్, పైనైట్ సొల్యూషన్స్ సూచించిన నిరుపేద విద్యార్థుల కు ఉచితంగా 5 డెంటల్ సీట్స్ ఇస్తానని తెలిపారు, స భాధ్యక్షుడు మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపకులు %ఖ. దీ% శ్రీధర్ మాట్లాడు తూ ప్రతి శు క్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సత్సంగ్ నిర్వహించి మాతృదేవోభవ గొప్ప తనాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు అతిధి, గా విచ్చేసిన విరుపాక్ష స్వామీ జీ శివ తత్వాన్ని వివరిస్తూ శి వుడిపై పాటలను పాడారు. స్థానిక బిజెపి నాయకుడు అరవింద్ రెడ్డి,, ఆధ్వర్యంలో ఈ సందర్బంగా వివిధ రంగాల్లో సేవ చేసిన సంఘ సేవకులకు లక్ష్మీ దేవమ్మ అవార్డ్ ల తో సత్కరించారు కార్యక్రమం లో %+వీఖ% ఫౌండేషన్ ఫౌండర్ మణికంఠ, జాతీయ కార్యదర్శి డాక్టర్.అంజనీదేవి. గోగిరెడ్డి, జాతీయ ప్రతినిధి గడప నవీనరాణి, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి %ఎష్ట్ర%. విజయకనకదుర్గ కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య,తెల్లాపూర్ సెల్వరాజ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు అని శివ హోమ్ టెంపుల్ ట్రస్ట్ నిర్వాహకులు అంతిరెడ్డి, అరవింద్ రెడ్డి, తెలిపారు,,,,

# నిండుకుండలా నీరున్నా నిరుపయోగమే



సాగర్ జలాలు తాగేది ఎన్నడు

బిల్లులు మార్చుకోవడమే తప్ప నీటి సరఫరాలేదు

పట్టుమని పది గ్రామాలు కూడా చేరని నీరు

సమ్మర్ స్టోరేజ్ ని సందర్శించిన సీపీఐ బృందం

**పుల్లలచెరువు జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజ్ లో నిండు కుండలా నీరు ఉన్నా నిరుపయోగమేనని, బిల్లులు మార్చుకోవడానికే తప్పా నీరు సరఫరా జరగటం లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మండిపడ్డారు. ఆదివారం మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ని సీపీఐ బృందం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దృష్ట్యా కరువు కాటకాలతో అల్లాడుతున్న మండల ప్రజల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి సమ్మర్ స్టోరేజ్ ని ఏర్పాటు చేశారని అన్నారు. కాని కార్యరూపం దాల్చలేదని అప్పటి నుండి ఇప్పటి వరకు పట్టుమని పది గ్రామాల కూడా నీరు అందటం లేదు. వేసవికాలం ట్యాంకర్ల చూపే శ్రద్ధ సమ్మర్ స్టోరేజ్ నీటి సరఫరా పై చూపిస్తే నీటి కొరత నివారించవచ్చు అని అన్నారు. మండలం నుండి జిల్లా అధికారుల వరకు ముందస్తు నీటి కొరత నివారించెందుకు ప్రణాలికలు సిద్ధం చేస్తున్నామని చెప్పటం తప్పా నీటి సమస్యలు నివారించేందుకు అధికారులు విఫలం అయ్యారని అన్నారు. పుల్లలచెరువు మండల కార్యదర్శి జి.గురునాధం మాట్లాడుతూ చెరువు చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించలేదని, నీటి సరఫరా విషయంలో ఫిల్టర్ లు కూడా సరీగా పని చేయటం లేదన్నారు. గ్రామాల్లో నెలకొన్న సంపులు ఓవరేట్ ట్యాంకర్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రత చేయాలని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా నిధులు మార్చుకొని గాలికి వదిలేశారేం తప్పా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వారు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను సమన్వయ పరచి సమ్మర్ స్టోరేజ్ పరిధిలో ఎక్కడైతే మరమ్మతులు చేపట్టాలో, పైపు లైన్లు పరిశీలించి అన్ని గ్రామాలకు సాగర్ జలాలు అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. గతంలో ఈ ప్రాజెక్టు ను జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సందర్శించారే తప్పా పట్టించుకున్న నాథుడే లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ యర్రగొండపాలెం మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శి వై వెంకట శివయ్య, పుల్లలచెరువు సీపీఐ మండల సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కి ఘన సన్మానం.



**ఆలమూరు, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** రావులపాలెం లో జరిగిన శ్రీ మారుతి ఆనియన్స్ వారి నూతన గృహప్రవేశము మరియు వ్యాపార ప్రారంభోత్సం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు వెళ్ళిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కి కూనా నాగబాబు దుశ్శాలువా కప్పి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ వ్యాపార రంగంలో లాభాపేక్ష కంటే కష్టమర్ల సంతృప్తే ముఖ్యమన్న సిద్ధాంతాన్ని అలవరుచుకుని ముందుకు సాగుతున్న శ్రీ మారుతి ఆనియన్స్ వారి వ్యాపార సామ్రాజ్యం దినదినాభివృద్ధి చెందుతూ వ్యాపారం మరింత విస్తరించాలని,వారికి అపారమైన లాభాలు రావాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు ఉద్యమనేత,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుమార్తె,జనసేన పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి దంపతులు,ఆకుల రామకృష్ణ,కెవి సత్యనారాయణ రెడ్డి,విక్టరీ వెంకటరెడ్డి,గొలుగూరి సోమిరెడ్డి,సలాది రామకష్ణ,నందం సత్యనారాయణ,కూనా సూర్యప్రకాష్,పెనుమత్స వెంకటేశ్వర్రావు(బాబు),డాక్టర్ చల్లా తనయుడు సుధీర్ కుమార్,ఎలుగుబంటి సాయిబాబా,ఎలుగుబంటి బూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేద మంత్రాల మధ్య ఆదిదంపతుల దివ్య కళ్యాణం



**ఆలమూరు, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మడికి హరి హర మహా క్షేత్రంలో కొలువైయున్న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చక స్వాములు కాళ్ళకూరి కామేశ్వర శర్మ, అయిలూరి బ్రహ్మన్నల మంత్రోచ్చారణల మధ్య ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగింది. పెదపూడి అయ్యప్ప దీక్షితులు, రాంపల్లి విశ్వనాథ శర్మ, పట్టిసం గాంధీ శర్మ వేద పండితులు నిర్వహించిన ఈ కళ్యాణం తిలకించడానికి చెముడులంక, గాంధీనగరం, చిలకలపాడు, బడుగువానిలంక, చొప్పెల్ల, పొట్టిలంక గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో ఏర్పాటు చేసిన పూల మండపం, దేవత మూర్తుల విగ్రహాల పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# రైతులకు సాగునీటి కోసం పంట కాలువలను శుభ్రం చేయించిన డిసి చైర్మన్ మెర్ల.



**ఆలమూరు, జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** రైతులకు సాగునీటి కోసం పంటకాలువ శుభ్రం చేయించిన డి సి చైర్మన్ మెర్ల గోపాలస్వామి.కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల పరిధిలో చొప్పెల్ల గ్రామం నుండి మండపేట వరకు విస్తరించిన పంటకాలువ దిగువ ప్రాంతంలో ఉన్న రైతులకు సాగునీరు అందించేందుకు, ఆలమూరు డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి కీలక చర్యలు చేపట్టారు.పంట కాలువకు ఇరువైపులా గడ్డి మందు పిచికారీ చేయించి, కాలువలోని చెత్తకూడలను తొలగించేందుకు ప్రత్యేకంగా శ్రమిస్తున్నారు. ఈ చర్యల వల్ల సాగునీటి ప్రవాహం బాగా కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శుభ్రత పనులకు గ్రామస్థుల సహకారంతో చేయగా స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ "ఇదే నిజమైన నాయకత్వం" అని అభినందిస్తున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

డాక్టర్ మన్నె రవీంద్ర





**యర్రగొండపాలెం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ హాస్పిటల్లో ఆనారోగ్యంతో చికిత్సలు పొందుతున్న పుల్లలచెరువు మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన జి శేషయ్య అనే 75 సంవత్సరాల వయసు గల వ్యక్తికి ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ను సంప్రదించారు. విషయం చెప్పారు. వెంటనే స్పందించిన ఇస్మాయిల్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న డి వెంకటేశ్వర నాయక్ చేత రక్తదానం చేయించి ప్రాణదానం చేశారు. ఆపద వేళ వెంటనే తన వంతు సమాజ సేవగా భావించి వెంటనే వచ్చి రక్తదానం చేసిన వెంకటేశ్వర నాయక్ ను డాక్టర్ మన్నె రవీంద్ర, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శాలువాతో సన్మానించి మెమొంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తూమాటి కోటి, పల్లె సుబ్బారావు, షేక్ బాషా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న రావణాపల్లిలో సిపిఐ మండల మహాసభ

సిపిఐ పార్టీ మండల కార్యదర్శి "ఇరవాడ దేముడు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 12న రావణా పల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ మండల మహాసభలో 2025 -26 సంవత్సరంలో చేపట్టబోయే ఉద్యమాలు గురించి క్షుణ్ణంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి పోట్టిక దేవుడు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు

# పి.మాకవరం ఆశ్రమ పాఠశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ఇంచార్జ్ హెచ్ఎం. "జి జే ఎమ్ గోల్డ్"




**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మండలంలోపి. మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో వివిధ తరగతిలో ఖాళీగా సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జిజేఎం గోల్డ్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ బాలికల ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి లో 10 సీట్లు నాలుగో తరగతిలో 10 సీట్లు 3వ తరగతిలో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలలో జాయిన్ అయ్యేందుకు ఆసక్తిగల బాలికలు తమ సర్టిఫికెట్స్ తీసుకొని పాఠశాలలో సంప్రదించాలని జిజేఎం గోల్డ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల గోశాల సంరక్షణ పథకానికి దాతల విరాళం




**శ్రీశైలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి విరాళం గా,రూ. 1,00,116/-లను టి. మహేష్ రెడ్డి,హైదరాబాదు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయ డం జరిగినది

## శ్రీశైల దేవస్థానంశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు శ్రీశైల విరాళం



**శ్రీశైలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం గా, రూ. 1,00,116/-లను యం. మల్లికార్జున, బెంగళూరు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## వైసీపీ వారికి సాక్షి మీడియాకీ బుద్ధిని ప్రసాదించు దేవుడా

డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ వారికి సాక్షి మీడియాకీ బుద్ధిని ప్రసాదించు దేవుడా పవిత్ర గంగా జలంతో నాటి ప్రధాని నరేంద్ర మోదీ చాలా పవిత్రంగా శంకుస్థాపన చేసిన దేవతల రాజధాని ప్రజల రాజధానిగా ఎంచబడుతున్న అమరావతి రాజధాని గురించి, రాజధాని మహిళల గురించిసాక్షి టెలివిజన్ డిబేట్ కార్యక్రమంలో వి వి ఆర్ కృష్ణంరాజు చేసిన అసభ్యకరమైన మాటలు (వేశ్యల రాజధాని అని) క్షమించరానివి. స్త్రీ జాతి ఆత్మగౌరవాన్ని, మొత్తం స్త్రీ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కృష్ణంరాజుని దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి పిట్టల వాని పాలెం మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆవేదన వ్యక్తపరిచార ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి అసభ్యకరమైన విషయాలను పెంచి పోషిస్తున్న సాక్షి టీవీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని చందోలు పోలీస్ స్టేషన్ నందు తెలుగు మహిళా అధ్యక్షురాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆఫ్జల్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలతో కలిసి వినతి పత్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివకుమార్ కు అందజేశారు.

## సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసిన

పదవ తరగతి 97 98 బ్యాచ్ విద్యార్థులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వం 1997 98 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాలలో ఏదో సేవా కార్యక్రమం చేయాలన్న నెపంతో తమ పాఠశాలలో సరస్వతి దేవి అమ్మవారి విగ్రహాన్ని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది పదో తరగతి 1997 98 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యకి అరెస్ట


**బెల్లంపల్లి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో ఆదివారం ఉదయం నమ్మ దాగిన సమాచారం మేరకు చర్లపల్లి మండలలో కొట్రంగి పోచన్న, 23సంవత్సరాలు,కూలి చర్లపల్లి అను అతడు తన ఇంటి ఆవరణలోనీ పెరడులో 8 గంజాయి మొక్కలను పెంచుతున్నాడన్న సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు బెల్లంపల్లి తల్లా గురిజాల ఎస్ఐ, రమేష్ అలాగే తన సిబ్బందితో అక్కడకు వెళ్లి అతన్ని విచారించగా అతడు 8 గంజాయి మొక్కలను పెంచుతున్నాడని,కాపుకు వచ్చిన తర్వాత వాటిని అమ్మి అధికంగా లాభాలను పొందుతున్నడు,అలానే గత రెండు నెలల క్రితం తన దగ్గర విత్తనాలను నాటి అవి పెరిగి 8 మొక్కలు పెద్దవి అయినవి వాటిని అమ్ముకొని లాభాలను పొందుటకై చూస్తూన్న సమయంలో పోలీసు వారు పట్టుకున్నారు,అతని వద్ద నుండి 8 గంజాయి మొక్కలను సీజ్ చేసి అతని పైన కేసు నమోదు చేసి కోర్టు ముందు ప్రవేశ పెట్టినట్టు ఎస్ఐ రమేష్ తెలిపారు...

## అఖండ భూమి దినపత్రిక కుటుంబ సభ్యులకు యజమాన్యం తరపున మరియు విలేకరుల తరపున అఖండ భూమి దినపత్రిక కుటుంబ సభ్యులు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్నాం

ముస్లింలు బక్రీద్ పండుగ సందర్భంలో ఈద్గా కి వెళ్లి ప్రార్ధన నమాజ్ చేశారు









**నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ బాబా పూర్ గ్రామంలో ఈరోజు శనివారం నాడు బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు పండుగలు జరుపుకున్నప్పుడు ఎవ్వరి మను భావాలకు నొప్పి కలగకుండా అందరం కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని చెప్పిన విషయం గుర్తుపెట్టుకుని ఒక్క మానవుడిని చంపినట్లయితే మొత్తం సమాజం కి హత్య చేసిన ప్రవక్త మహమ్మద్ చెప్పారు బాబా పూర్ గ్రామంలో ఏ పండుగ అయినా కులమత బేధాలు లేకుండా కలిసికట్టుగా పండుగలకు శుభకార్యాలకు అందరు ఏకమై హాజీర్ అవుతారని మత పెద్దలు చెప్పడం జరిగింది బాబా పూర్ ఈద్గాలో నమాజు చేపట్టిన ఆఫీస్ రియాజ్ అహ్మద్ మరియు బాబాపూర్ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అతిక్ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ సుదీర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ అజీజ్ పత్రిక విలేకర్ ఆంధ్రప్రభ అతరుద్దీన్ అఖండ భూమి విలేకర్ మహమ్మద్ ముఖిద్ మహా న్యూస్ రిపోర్టర్ అఖిల్ అహ్మద్ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఎదుట మహిళా ఆత్మహత్య యత్నం



**వేపాడ జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం వేపాడ లోని వల్లం పూడి పోలీస్ స్టేషన్ ముందు ఆదివారం ఓ మహిళ ఆత్మహత్య యత్ననికి పాల్పడింది. ఎందుకు సంబంధించి స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. శృంగవరపుకోట మండలానికి చెందిన కాపు సోంపురం గ్రామానికి చెందిన రొంగలి లక్ష్మి(25) ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పడింది. కాపు సోంపురం గ్రామానికి చెందిన లక్ష్మికి వివాహం కాగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. భర్తతో విడాకులు తీసుకున్న ఈమెకు సోంపురం గ్రామానికి చెందిన ఓ యువకుడితో అక్రమ సంబంధం పెట్టుకుంది ఆ యువకుడు కి కూడా వివాహం జరిగి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. దీంతోఇంట్లోభార్యతో తగాదాలు వస్తూ ఉండడంతో ఆ యువకుడు లక్ష్మిని దూరం పెట్టాడు. దీనిపై లక్ష్మికి ఆగ్రహనికి గురై వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు కూడా చేసింది. దీనిపై స్పందించిన వాళ్ళం కూడా ఎస్సై సుదర్శన్ నిర్వర్గాలను పిలిపించి వారి కులాల పెద్దల సమక్షంలో మాట్లాడి రాజీ కుదుర్చేందుకు ప్రయత్నించారు. దీనికి ఇష్టపడని లక్ష్మి నా వద్ద మూడు రోజులు వారి వద్ద మూడు రోజులు ఉండమని పండి అలాగైతే నేను ఒప్పుకుంటానని లేకుంటే కుదరదని చెప్పింది. ఎందుకు విటుడు కుటుంబం అంగీకరించలేదు. సరికదా భార్య భర్తల మధ్య తగువులు అవుతున్నాయి పిల్లలు ఉన్నారు వారు వీధిన పడే ప్రమాదం ఉంది దీంతో మీరు ఇరువురు ఎవరి కుటుంబంతో వారు ఉండడం శ్రేయస్కరమని సలహా ఇచ్చారు. దీనికి అంగీకరించనిలక్ష్మి ఆగ్రహంతో స్టేషన్ నుంచి బయటికి వచ్చి రోడ్డుపై ఉన్న షాపులో పెట్రోల్ కొనుక్కొని మీద పోసుకుని నిప్పంటించుకున్నప్పటికీ అక్కడే ఉన్న స్థానికులు పోలీస్ సిబ్బంది వెంటనే గమనించి సమీపంలో ఉన్న దుప్పటి గోను సంచలను కప్పి మంటలను ఆర్పారు. వెంటనే108కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం శృంగవరపుకోట పీహెచ్సీకి తరలించారు.


## భక్తి భావన ఆధ్యాత్మికతతో పాటు సేవా గుణాన్ని పెంపొందించుకోవాలి











**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** అవధూత దత్త పీఠాధిపతి, పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి 83వ జన్మదిన వేడుకల్ని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ గురుదత్త ఆశ్రమం వ్యవస్థాపకులు నాగసాధు కైవల్య దత్తానందగిరి స్వామీజీ - శారదా మాతాజీ ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సందర్భంలో కంకుణాల రాజేశ్వర్ నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కి చెందిన రాజేశ్వర్ మాట్లాడుతూ స్వామి గారి చూపించిన దారి ఆయన చెప్పిన మాటలు పాటించాలని రాజేశ్వర్ ఈ కార్యక్రమానికి ఉద్దేశించి చెప్పడం జరిగింది విశ్వకళ్యాణార్థమై గణపతి హెూమాన్ని యాగ్నికుడిచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశేషంగా నిర్వహించే స్వామీజీ వారి పాదుకాపూజను పాలతో అభిషేకించి సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. తదనంతరం మహాత్ములు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు భక్తి భావనలను అలవరచుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా తత్వాన్ని పెంపొందించుకొని సరైన గురువును ఎంచుకొని వారి మార్గదర్శనంలో నడవాలని హితవు పలికారు. తదనంతరం "దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా... అంటూ సామూహిక ఆధ్యాత్మిక భజనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక ఎడపల్లి మండల గ్రామపంచా??యతీ పారిశుధ్య కార్మికులకు, నిరుపేద మహిళలకు, ఆశ్రమంలో సేవలు అందిస్తున్న మహిళలకు 170 చీరలను పంపిణీ చేశారు. గురువులను ఘనంగా సన్మానించి గురు దక్షిణను కైవల్య దత్తానందగిరి స్వామీజీ అందజేశారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థిని ఉప్పు వైష్ణవి పి. జి. చదువుకొరకై 5 వేల రూపాయలను శ్రీ గురుదత్త ఆశ్రమం ఎడపల్లి ట్రస్ట్ తరపున విరాళంగా అందజేశారు. దత్త బంధువులను, దత్త సేవకులను, దత్త కార్యకర్తలను కూడా సన్మానించారు. అన్న పూజ చేసి అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముంజెల రెడ్డి, నరేందర్ (ఏ.ఆర్.పి క్యాంప్), మస్కూరి గంగాధర్, జంగం గంగాధర్, కంకణాల రాజేశ్వర్, కోటగిరి బాల గంగాధర్, యోగేష్ తో పాటు ఎడపల్లి, బోధన్, నారాయన్ ఖేడ్, తదితర ప్రాంతాల నుండి పాల్గొన్నారు.


## 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం












కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్

**కర్నూలు కలెక్టరేట్ జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తెలిపారు. ఆదివారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు..యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు.. అందులో భాగంగానే యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించు కుంటున్నామన్నారు.. ఈరోజు ఇక్కడ నిర్వహించిన కార్యక్రమాన్ని చాలా విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తితో జూన్ 21వ తేదీ నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ %ూజ% సుధాకర్ రెడ్డి, సైనిక్ వెల్ఫేర్ అధికారి, కర్నూల్ మండల తహసీల్దార్ రమేష్,దిన్నెదేవరపాడు సర్పంచ్ మాధవస్వామి తాండ్రపాడు సర్పంచ్ జయన్న, టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తమ్ రెడ్డి, యోగా అసోసియేషన్ కార్యదర్శిఅవినాష్, యోగ శిక్షకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్

చోద్యం చూస్తున్న అధికారులు.

కనుమరుగైపోతున్న ప్రభుత్వ భూములు, స్థలాలు..







**వెల్దుర్తి / కర్నూలు జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి వెల్దుర్తి పట్టణం అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అధికారుల సైతం చోద్యం చూస్తున్నట్లు విశ్వనీత సమాచారం. ఏవైనా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలన్న సెంటు భూమి లేదు. ఎవరి ఇష్ట ప్రకారంగా వారు కబ్జాలు చేస్తున్న రాజకీయ నాయకుల సైతం మిన్నకుండి పోతున్నారు. వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్టేషన్ వెల్దుర్తి ప్రక్కన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 247, 248 గల స్థలాలలో వాగులు, వంకలు, డొంకలు, రాస్తా గా రికార్డులు నమోదు అయినా కూడా అధికారుల సైతం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందినట్లు పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు లేక ప్రభుత్వ స్థలాలలోని నిర్మించిన ప్రైవేటు బిల్డింగ్లలో అద్దెకు తీసుకోవడం ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చంపపెట్టుగా మారింది. అయితే ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వ కార్యాలయాలకు బియ్యం గోడం నిర్మించేందుకు స్థలం లేక ప్రైవేటు బిల్డింగులలో రెంటుకు తీసుకున్నారు. అదేవిధంగా ఐ సి డి ఎస్ కార్యాలయాలు నిర్మాణం చేసేందుకు స్థలాలు లేక ప్రవేట్ బిల్డింగ్లలో నిర్మించిన వాటిలో అద్దెకు ఉండడం ప్రభుత్వ అధికారులకు సిగ్గుచేటుగా మారింది. జిల్లా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలలో నిర్మించిన వాటిని తొలగించి ప్రభుత్వ బిల్డింగులను ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని పట్టణ మరియు మండల ప్రజలు కోరుతున్నారు.

# పోలతల క్షేత్రాన్ని భ్రష్టు పట్టించిన ఆలయ అధికారులు












**పాచి నీళ్లతోనే భక్తులు స్నానాలు చేస్తున్న వైనం...**

**పోలతల క్షేత్రం గొప్ప మహిమల గల క్షేత్రం..**

**భూతప్రేత పిచాచాలకు పేరుగాంచిన నిలయం.**

**వసతులు లేక నిరాశకు గురవుతున్న భక్తులు..**

**ఇబ్బందులు పడుతున్న భక్తులు..**

**పొలతల క్షేత్రం (కడప) ప్రత్యేక కథనం జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కడప జిల్లా పెండ్లి మరి మండలం పొలతల చిత్రం నందు కనీస మౌలిక వసతులు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం కొలతల క్షేత్రాన్ని సందర్శించేందుకు భక్తులు శుక్రవారం సోమవారాలు రద్దీగా వస్తారు. అయితే ఇక్కడ మేనేజ్మెంట్ అధికారులు మాత్రం పోలతల క్షేత్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని భక్తులు తెలుపుతున్నారు. ఈ పొలతల క్షేత్రానికి ప్రత్యేకత ఉంది. అయితే ఆలయ అధికారులు మాత్రం ఎటువంటి అభివృద్ధికి శ్రీకారం చుట్టడం లేదని భక్తులు వాపోతున్నారు. పొలతల క్షేత్రం నందు భక్తులకు మౌలిక వసతులు లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. పొలతల క్షేత్రానికి వచ్చిన ప్రతి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లేటప్పుడు తడి గుడ్డలతో అమ్మవార్లను దర్శించుకోవాలన్న ఆనవాయితీ ఉంది అయితే అక్కడ మాత్రం కోనేరులలో పాములు, కప్పలు, జలగలు, పాకరా పట్టిన నీటితో స్నానాలు చేసేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మేనేజ్మెంట్ అధికారులు వారంలో రెండు సార్లు కోనేట్లను శుభ్రం చేసి భక్తులకు శుభ్రమైన నీటిని అందించాల్సి ఉంది. దీనికి భిన్నంగా అధికారులు మాత్రం ఆలయ కోనేరులను అలాగే వదిలేయడంతో పాచినీరుతోనే దర్శనం ఇవ్వడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లడం లేదు. దీంతో వచ్చిన భక్తులు ఆలయానికి మాత్రం ఓ ప్రత్యేకత ఉన్నప్పటికీ ఇక్కటి వసతులు సక్రమంగా లేకపోవడంతో ఆలయ అధికారులను మేనేజ్మెంట్లను బూతు పురాణాలు పురాణాలు చేస్తున్నారు. అఖండ భూమి తెలుగు దినపత్రిక ప్రతినిధులు వెళ్లి అక్కడ ఉన్న వసతులను సంబంధిత అధికారులకు తెలుపగా వారు మాత్రం పాత్రికేయుల మీదికి తగాదా పడుతున్నారు. అంటే దాని అర్థం ఇక్కడ ఆలయం గురించి ఎవరు మాట్లాడకూడదు అన్నట్లుగా ఆ అధికారుల శైలి అని చెప్పకనే తెలిసి వస్తుంది. అదేవిధంగా బండెన్న ఆలయ పర్యావరణ ప్రాంతాలలో సుభ్రం లేకపోవడంతో భక్తులు ఎక్కడపడితే అక్కడ నిరాశగా కూర్చుని భగవంతుని సన్నిధిలో ప్రశాంతతను చవి చూడలేకపోతున్నారు. అమ్మవార్ల గుడి వెనకాల ఎంతో మహిమలు గల బావి ఉంది. ఆ బావి నీరు వచ్చిన భక్తులు తలమీద పోసుకొని గుడి చుట్టూ తిరిగితే పాపాలు పోతాయని భక్తుల నమ్మకం. అయితే ఆబావి నందు చెత్తచెదారాలు బట్టలు, అపరిశుభ్రంగా బావిని ఉంచారు. ఆ నీరు త్రాగేందుకు, తలమీద వేసుకుంటే ఎంతో పుణ్యం వస్తుంది అన్న భక్తులకు నీటిని చూసేసరికి ఆ నీళ్లను తలపై వేసుకోవాలా వద్దా అన్న ప్రశ్న భక్తులలో పుడుతుంది. ఆలయ అధికారులు మాత్రం అవి ఏమి శుభ్రం చేయకుండా వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అపరిశుభ్రంగా ఉండడంతో మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఎంతో మహిమలు గల గొప్ప పేరుగాంచిన ఆలయ క్షేత్రానికి అధికారులే వెన్నుపోటుల ఉన్నారని భక్తులు భావిస్తున్నారు. ఏది ఏమైనా సంబంధిత ఉన్నతాధికారులు కొలతల క్షేత్రం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# ఈ ఏడాది నినాదం ప్లాస్టిక్‌ను అంతం చేద్దాం




ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోంది. నేల, చెరువులు, నదులు, సముద్రాలన్నింటినీ ఇది కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.1 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 కల్లా 2.9 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సముద్రంలోకి చేరే ప్రమాదముంది. కోయంబత్తూరు దగ్గర్లోని భారతీయార్ యూనివర్సిటీకి సమీపంలో 'మరుదామలై' అటవీప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో ఇటీవల ఓ ఏనుగు మృతి చెందింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ ఏనుగు కడుపులో 15 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్లు గుర్తించారు! సందర్శకుల ద్వారా అటవీప్రాంతంలోకి కూడా ప్లాస్టిక్ భూతం ఇంతగా చేరిపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏనుగులే కాదు నిత్యం ఎన్నో జీవరాసులు ఈ ప్లాస్టిక్ భూతానికి బలవుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో వాటిల్లబోయే ప్రమాదాలకు ఈ ఘటనలను ముందస్తు హెచ్చరికగా భావించాలి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోంది. కొన్నేళ్ల క్రితం ప్లాస్టిక్ ఉత్పత్తి ఏడాదికి 20లక్షల టన్నులు ఉండగా 2019లో ఇది 45 కోట్ల టన్నులకు పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే 2060 నాటికి మూడింతలు పెరిగే ప్రమాదముంది. ఈ కాలుష్య కట్టడికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలి. ఆ వ్యర్థాలను పునర్వినియోగించే దిశగా అడుగులు వేయాలి. ప్రస్తుతం పది శాతం కంటే తక్కువగానే ప్లాస్టిక్ పునర్వినియోగం జరుగుతోంది. దీన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పటికే భూమ్మీద 600 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయని లాన్సెట్ పత్రిక ఓ అధ్యయనంలో వెల్లడించింది. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జల వనరుల్లో చేరుతుండడం అతి పెద్ద సమస్యగా మారింది. అక్కడ అవి సూక్ష్మ రేణువులుగా విచ్ఛిన్నమవుతున్నాయి. వాటిలోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తున్నాయి. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్, మధుమేహం, సంతానలేమి వంటి ఇతర సమస్యలకు దారి తీస్తున్నాయంటున్నారు వైద్య నిపుణులు. ప్రపంచంలో ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో 5.2 కోట్ల టన్నులకు పైగా బహిరంగ ప్రదేశాలలో కాల్చివేస్తున్నారు. ఆ సమయంలో విడుదలయ్యే విష వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి జీవుల్లో అనేక రుగ్మతలకు కారణమవుతున్నాయి. ఓ సర్వే ప్రకారం గాలి ద్వారా మనం నిత్యం 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులని పీలుస్తున్నాం. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా కొన్ని దేశాల్లోని కార్పొరేట్ సంస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకూడదు అనుకుంటే.. దాని జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం' అనే నినాదంతో అడుగులు వేస్తున్నాయి. యూకేలో ఇప్పటికే పలు సూపర్ మార్కెట్లు కూల్‌డ్రింక్ టిన్స్, గ్రీటింగ్ కార్డ్స్, బెడ్‌షీట్స్ వంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం మానేశాయి. ఉత్తర అమెరికాలోని వాల్‌మార్ట్ షాపింగ్‌మాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించారు. స్వీడన్‌కు చెందిన ఐసీఏ రిటైల్ సంస్థ పండ్లు, కూరగాయలపై బ్రాండ్ల పేర్లను లేజర్‌తో ముద్రించే ప్రయత్నం చేస్తోంది. యూనీలివర్, జాన్సన్ వంటి సంస్థలు టూత్‌పేస్ట్, డిటర్జెంట్లను మందుబిళ్ళల రూపంలో తయారుచేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అమెరికాలో పాల పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా సీసాలు, జగ్గుల్లో విక్రయించే విధానం ఇప్పటికే మొదలైంది. ఇది అన్ని దేశాలూ ఆచరించదగిన శుభపరిణామం. అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలి. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర ప్రత్యామ్నాయాలు వాడాలి. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను- తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మార్పు రావాలి. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి. తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సహించాలి. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా. ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. యువత కూడా రీసైక్లింగ్ రంగంలోకి అడుగుపెట్టాలి. ప్రభుత్వాలు ఆ దిశగా అంకుర పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కళాకారుల నృత్యాలు అభినందనీయం


**వంశీప్రతాప్ గౌడ్ కళా సేవలు ఆదర్శం**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** కూచిపూడి కళాక్షేత్రం వార్షికోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటి ఆమని, తెలంగాణ ఫిల్మ్ చాంబర్ చైర్మన్ రామకృష్ణాగౌడ్, టీవీ నటుడు ప్రభాకర్ హాజరయ్యారని కళాక్షేత్రం వ్యవస్థాపకుడు, జాతీయ నృత్య కళాకారుడు వంశీ ప్రతాప్ గౌడ్ తెలిపారు. అనంతరం కళాక్షేత్రం చిన్నారులు వివిధ రకాల నృత్యరూపాలను ప్రదర్శించారు. కళాభిమానులు కార్యక్రమాలను వీక్షించి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

# మంత్రి పదవీకోసం అధిష్టానం పునరాలోచన చేయాలి



**బెల్లంపల్లి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ తెలంగాణ ఏర్పడిన 2014 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ఉనికిని పోనియకుండా ధైర్యముతో ఇంద్రవెల్లి సభ,మంచిర్యాల జిల్లాలో సభలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన పెద్దలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గుండెచప్పుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అలాంటి మంచి నాయకునికి మంత్రివర్గ విస్తీర్ణం మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరం.అధిష్టానం ఇకనైనా పునర్ ఆలోచించి మంత్రి పదవి ప్రేమ్ సాగర్ రావుకు ఉమ్మడి ఆదిలాబాద్ మంచిర్యాల్ బెల్లంపల్లి నుండి ప్రజల పక్షాన మేధావుల పక్షాన విద్యార్థి పక్షాన కోరుచున్నాం కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ భాయ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ తుంగల మల్లేష్ పార్టీ అధిష్టానాన్ని కోరుకుంటూ ఒక ప్రకటనలో తెలిపారు.

## మా వార్డుకు తాగునీటి
# సమస్య తీర్చి పన్ను వసూలు చేయండి

**లేదంటే పన్ను వసూలు చేయడానికి వచ్చిన పంచాయతీ సిబ్బందిపై తిరుగుబాటు చేస్తాం..**


**సంవత్సరము నుండి తాగునీటి కష్టాలు..**

**పట్టించుకోని గ్రామ సర్పంచ్..**



**వెల్దుర్తి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** మేజర్ గ్రామపంచాయతీ లో వార్డు సమస్యలు తీర్చి పన్ను వసూలు చేయాలని వెల్దుర్తి పట్టణానికి చెందిన మహిళలు గ్రామ సర్పంచ్ ను కోరారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారన్నారు. సర్పంచ్ పదవిగా ఉండి నాలుగు సంవత్సరాలు గడిచిన చేసింది ఏమీ లేదని విమర్శించారు. మేజర్ గ్రామపంచాయతీ లోని 15, 16 వార్డులలో తాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం శనివారం చోటుచేసుకుంది. గత రెండు సంవత్సరాల నుండి మా వార్డుకు తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విలేకరులకు తెలిపారు. కనీసం స్నానాలు చేయడానికి కూడా చుక్కనీరు లేదని వాపోతున్నారు. మా ఇండ్లకు బంధువులు వస్తే కూడా నీరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పట్టించుకున్న పాపాన పోలేదని మహిళలు ముక్తకంఠంతో ఖండించారు. మా వార్డు సమస్య లు తీర్చితేనే ఇంటి పన్ను గాని నీటి పన్ను చెల్లిస్తామని లేకపోతే వసూలు చేయడానికి వచ్చిన వారిపై తిరగబాటు చేస్తామని హెచ్చరించారు. తాగునీరు సమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# కులగణన ఎలా జరగాలి




కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ అలా చేయబోమని, ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామనీ చెప్పి, ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సెస్ రిపోర్టు కూడా బయటపెట్టలేదు. తర్వాత ఆ సెన్సెస్‌లో తప్పులున్నాయని చేతులు దులుపుకుని, రిపోర్ట్‌ను బుట్టదాఖలు చేసింది. అలా ఐదువేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఈసారైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను చిత్తశుద్ధితో చేయాలి. వీరికి ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ తప్పుల తడకగా మారింది. 2) కులగణన జనగణనలో అంతర్భాగం కావాలి. దీని కొరకు సెపరేట్ ఫారం ఉండకూడదు. ఉంటే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. 3) ఈ సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే గాక, అన్ని కులాల లెక్కలు తీయాలి. అదే విధంగా ముస్లింలలో, క్రిస్టియన్స్‌లో ఉన్న కులాల లెక్కలు కూడా గణించాలి. 4) ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాలి. లేదంటే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు, కొన్ని ప్రాంతాల్లో ధోబి అంటారు. ముస్లిం, క్రిస్టియన్ మతాలలోని కులాల క్రోడీకరణ జరగాలి. 5) ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారంలో కాలం నెంబర్ 8లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టీ అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%లో తెగ వివరాలు చెప్పాలి. ఇక్కడ బీసీ లేదా ఓబీసీ అనే కాలమ్ సృష్టించాలి.రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 3421 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్‌ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రాలు ఆర్టికల్ 3423 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చు. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టులు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి. అక్కడ కూడా కింద కులాల లిస్ట్ కోడ్ నంబర్లతో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలమ్స్ సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. 6) ప్రస్తుత సెన్సెస్ ఫార్మేట్‌లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైన డాటా పెద్దగా సేకరించడం లేదు. కేవలం కుల డాటా సేకరించి భూమి, ఆర్థిక వివరాల డాటా సేకరించకపోతే బీసీల సామాజిక.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి జూన్ 08 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 9వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని meekosam.ap.gov.in వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని... ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సినిమా చిత్రం

## ఆలియా కేన్స్ ఆరంగేట్రం రెస్పాన్స్ ఇదీ



ఇండియా- పాక్ ఉద్రిక్తతల కారణంగా ఆలియా భట్ కేన్స్ 2025 ఆరంగేట్రాన్ని వాయిదా వేసుకుందని ప్రచారం సాగింది. కేన్స్ లో మొదటి రోజే ఆలియా అడుగుపెట్టాల్సింది...

కానీ అది జరగలేదు. దానికి కారణం భారత్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం.. అంటూ ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఆలియా భట్ ఫ్రెంచ్ రివేరా వేదికగా జరుగుతున్న కేన్స్ ఉత్సవాల్లో పాల్గొంది. ఈ వేడుకల్లో ఆలియా ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. కేన్స్ రెడ్ కార్పెట్‌పై తొలిసారి ఆరంగేట్రం చేస్తున్న ఆలియా ఆర్గాన్జా ఎనామెల్ ఫ్లోరల్ ఐవరీ రఫ్ఫుతో ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్-షోల్డర్ బస్టియర్ గౌనులో ప్రత్యక్షమైంది. ఈ లుక్ చాలా మందిని ఆకర్షించినా కానీ, 2017 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మల్లికా షెరావత్ మెర్మైడ్ గౌనును ఇమ్మిటేట్ చేసిందని నెటిజనులు గుర్తు చేశాయి. కేన్స్ లో మల్లిక చాలా సీనియర్. కొన్నేళ్ల పాటు రెడ్ కార్పెట్ లుక్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారగలిగింది. 2017లో మల్లిక పింక్ కలర్ అద్దిన, లేత గోధుమరంగు జార్జెస్ హెూబెకా ఆఫ్-షోల్డర్ మెర్మైడ్ గౌనులో ఇండియన్ క్వీన్ లా కనిపించింది.

ఇప్పుడు మళ్లీ ఆలియా లుక్ దానిని గుర్తు చేసిందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. అయితే ఆలియా ఆరంభ లుక్ అదిరిపోయిందంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ ఆలియా తన మేకప్ , హెయిర్ డిజైన్ ఎంపికతో కొంత నిరాశపరిచిందని అభిమానులు భావిస్తున్నారు.

ఒక నెటిజన్ వ్యాఖ్యానిస్తూ, ఈ దుస్తులు చాలా అందంగా ఉన్నాయి అని ప్రశంసించారు. ఆలియా నటిస్తున్న స్పై మూవీ ఆల్ఫా విడుదల కావాల్సి ఉంది. ఇందులో శార్వరి కూడా నటిస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ లవ్ %డ% వార్‌లోను ఆలియా నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## అప్పుడు అలా అన్న వాళ్లే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు



నేచురల్ స్టార్ నాని హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా మంచి సక్సెస్ లో ఉన్నాడు. కోర్టు, హిట్3 సినిమాలతో నిర్మాతగా తక్కువ టైమ్ లో వరుస సక్సెస్‌లు అందుకున్న నాని, ఏం చేసినా దాని గురించి ఎంతో ఆలోచించే అడుగు ముందుకేస్తాడు. ఈ విషయం ఇప్పుడు మరోసారి స్పష్టమైంది. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని నటిస్తూ నిర్మించిన హిట్3 సినిమా నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్స్ లో మాత్రమే రిలీజైందనే విషయం తెలిసిందే. ఈ విషయంలో రిలీజ్ టైమ్ లో నాని కొన్ని విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. అయితే నార్త్ లో ఏదైనా సినిమాను మల్టీప్లెక్స్ లో రిలీజ్ చేయాలంటే ఓటీటీ రిలీజ్ కనీసం 50 రోజుల తర్వాతే ఉండాలనేది అక్కడి రూల్. దానికి సదరు నిర్మాత ఒప్పుకుంటేనే మల్టీప్లెక్సుల్లో సినిమాలు ఆడతాయి. లేదంటే ఆడవు. హిట్3 సినిమా విషయంలో నాని ఆ రూల్ కు నో చెప్పి నెట్‌ఫ్లిక్స్ తో 28 రోజుల స్ట్రీమింగ్ కు డీల్ కుదుర్చుకుని, నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్ రిలీజ్‌నే ప్లాన్ చేసుకున్నాడు. హిట్3 రిలీజయ్యాక తెలుగు రాష్ట్రాల్లో మిక్స్ టాక్ తో మొదలై మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. కానీ నార్త్ లో మాత్రం హిట్3 మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు మే 29న హిట్3 నెట్‌ఫ్లిక్స్ లోకి వచ్చేస్తుంది. ఇదంతా చూస్తుంటే నాని హిట్3 ఓటీటీ విషయంలో తీసుకున్న డెసిషనే కరెక్ట్ అనిపిస్తుంది. ఎందుకంటే నార్త్ ఆడియన్స్ కు హిట్3 పెద్దగా ఎక్కలేదు. వారిని నమ్ముకుని మల్టీప్లెక్సుల డీల్ కు ఒప్పుకుని ఉంటే నెట్‌ఫ్లిక్స్ హిట్3 కోసం నానికి ఆఫర్ చేసిన మొత్తం రేటులో భారీ కోత పడేది. దీంతో నాని నష్టపోయేవాడు. అయితే ఇప్పుడు విషయం తెలుసుకున్న అందరూ నానిని ఈ విషయంలో మెచ్చుకుంటున్నారు. ఓ వైపు థియేటర్ రిలీజ్, ఓటీటీ రిలీజ్ కు గ్యాప్ ఉండాలని నిర్మాతలకు ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న టైమ్ లో నాని లాంటి నిర్మాత తీసుకున్న నిర్ణయం వారిలో ఏమైనా మార్పును తీసు కొస్తుందేమో చూడాలి. ఒకటి మాత్రం నిజం, మేకర్స్ మంచి కంటెంట్ తో అలరించగలిగితేనే ఈ రోజుల్లో ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు తప్పించి లేదంటే ఎంత స్టార్ క్యాస్టింగ్ ఉన్నా, ఎంత భారీ బడ్జెట్ సినిమా అయినా దాన్ని చూడాలనుకోవడం లేదు మన ప్రేక్షకులు.

## జాన్వీకి టాలీవుడ్ లో మరో బంపరాఫర్?



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తెలుగు సినిమాలపై ఎక్కువ ఫోకస్ చేసింది. తెలుగు సినిమాల్లోకి ఎంటరై సౌత్ సినిమాతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకుంది జాన్వీ. తన తల్లి ఎక్కువగా సినిమాలు చేసి రాణించిన తెలుగులో సినిమాలు చేస్తే తల్లికి క్లోజ్ గా ఉండొచ్చనే భావనతో జాన్వీ టాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ చేసింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర సినిమాతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.

ఇప్పుడు జాన్వీకి తెలుగులో వరుస అవకాశాలొస్తున్నాయి. దేవర సినిమా రిలీజ్ కాకుండా సెట్స్ పై ఉన్నప్పుడే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో ఆఫర్ ను కొట్టేసింది. తెలుగులో మొదటి సినిమాను ఎన్టీఆర్ తో చేసిన జాన్వీ, రెండో సినిమాను చరణ్ తో లైన్ లో పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. ఇందులో రామ్ చరణ్ అథ్లెట్ గా కనిపించనున్నాడు. కానీ పెద్దిలో జాన్వీ పాత్రకు సంబంధించిన వివరాలు మాత్రం ఇప్పటివరకు బయటకు రాలేదు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న పెద్ది సినిమా జాన్వీకి తెలుగులో మరింత క్రేజ్ ను పెంచుతుందని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే పెద్ది సినిమా రిలీజ్ కాకుండా ఆ సినిమా సెట్స్ పై ఉన్నప్పుడే జాన్వీకి తెలుగు నుంచి మరో ఆఫర్ కూడా రాబోతున్నట్టు సమాచారం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా పాన్ ఇండియా డైరెక్టర్ అట్లీ డైరెక్షన్ లో తెరకెక్కనున్న సినిమాలో జాన్వీ నటించనుందని తెలుస్తోంది. జవాన్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత అట్లీ నుంచి రాబోతున్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలున్నాయి.

ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలో మృణాల్ ఠాకూర్, అనన్యా పాండే లాంటి హీరోయిన్లు నటించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడదే సినిమాలో ఓ హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను కూడా తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారట. అన్నీ కుదిరి ఈ సినిమాలో కూడా జాన్వీ ఛాన్స్ అందుకుంటే టాలీవుడ్ లో జాన్వీ కెరీర్ కు ఇక తిరుగుండదని చెప్పొచ్చు.

## అనగనగా నయా ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందా?




ఇంతకుముందు ఏదైనా సినిమాలు చూడాలంటే థియేటర్లోనే చూడాలి. లేదంటే టీవీ ఛానెల్స్ లో చూడాలి. కానీ మారుతున్న జెనరేషన్ లో భాగంగా ఇప్పుడు ఓటీటీలు వచ్చేశాయి. పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాలిటీ షోలు సైతం ఈ ఓటీటీల్లోనే చూస్తున్నారు ఆడియన్స్. కరోనా ద్వారా ఈ ఓటీటీల వాడకం బాగా పెరిగింది. థియేటర్ రిలీజ్ కు ఇబ్బంది పడే ఎన్నో సినిమాలకు ఓటీటీలు దేవాలయాల్లా కనిపిస్తున్నాయి. అందుకే కోవిడ్ నుంచి చాలా సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజయ్యాయి. అంతేకాదు, థియేటర్ రన్ తర్వాత కూడా కొత్త సినిమాలు ఓటీటీలో రిలీజవుతుండటం చాలా కామన్. కానీ ఇప్పుడు దానికి రివర్స్ లో ఓటీటీలో రిలీజైన ఓ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్లబోతుంది. రీసెంట్ గా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన అనగనగా అనే సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. విమర్శకులు సైతం ఈ సినిమాను ప్రశంసిస్తున్నారు. కొన్ని ఏరియాల్లో ఫ్రీ ప్రీమియర్లు వేస్తే అవి కూడా హౌస్ ఫుల్స్ అయ్యాయి.


ఈ సినిమా ప్రీమియర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే అనగనగా సినిమాకు పెయిడ్ షో లు వేయనున్నట్టు ఆ సినిమాలో మెయిన్ లీడ్ గా నటించిన సుమంత్ తెలిపాడు. అయితే ఓటీటీలో రిలీజైన సినిమా ఇలా థియేటర్లలో రిలీజ్ చేయడం ఇదేమీ ఫస్ట్ టైమ్ కాదు. గతంలో కూడా కొన్ని సినిమాలను ఇలానే చేశారు కానీ అవేమీ పెద్దగా క్లిక్ అవలేదు. కానీ అనగనగా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆ సినిమా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. లిమిటెడ్ స్క్రీన్స్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న అనగనగా ఓ కొత్త ట్రెండ్ కు తప్పకుండా నాంది పలుకుతుందని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఒకవేళ మ్యాజిక్ జరిగి థియేటర్లలో కూడా ఈ సినిమా హిట్ అయితే పలువులు దీన్ని ఫాలో అయ్యే ఛాన్సుంది. అలా అని ఏ సినిమాను పడితే ఆ సినిమాను ఓటీటీలో రిలీజ్ అయ్యాక థియేటర్లలోకి తీసుకొచ్చి రిలీజ్ చేస్తే మొదటికే మోసం వచ్చే ఛాన్స్ కూడా ఉంది. అయితే అనగనగా థియేట్రికల్ రిలీజ్ విషయంలో మాత్రం మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## 157 లో మెగాస్టార్ శివ శంకర వర ప్రసాద్!



మెగాస్టార్ చిరంజీవి 157వ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. జూన్ నుంచి ప్లాన్ చేసుకున్నా? అనూహ్యంగా దర్శకుడు అనిల్ రావిపూడి శుక్రవారం నుంచే పట్టాలెక్కించారు. చిరంజీవితో పాటు ప్రధాన తారగణమంతా తొలి షెడ్యూల్ తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నారు. వాళ్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇప్పటికే చిరంజీవి పాత్ర ఎలా ఉంటుందన్నది ముందే రివీల్ చేసారు. ఈ సినిమాలో చిరు మరో 'చంటబ్బాయి'లా హైలైట్ అవుతారని వినిపిస్తుంది. హిలేరియస్ ఎంటర్ టైనర్ లో చిరు పాత్ర చాలా కామిక్ గా ఉంటుందని ముందే రివీల్ చేసారు. చిరంజీవి చాలా కాలం తర్వాత ఎంతో ఇష్టపడి చేస్తోన్న కామెడీ చిత్రమిది. తాజాగా చిరు పాత్రకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరు శివ శంకర వర ప్రసాద్ అట. ఈ పేరు ఇప్పటి జనరేషన్ చాలా మందికి తెలియదు. చిరంజీవి అసలు పేరు శివ శంకర వర ప్రసాద్. స్టార్ కాక ముందు ఇదే పేరుతో పిలవబడే వారు. స్టార్ అయిన తర్వాత స్క్రీన్ నేమ్ చిరంజీవి అయింది. అక్కడ నుంచి పెద్ద స్టార్ అవ్వడంతో మెగాస్టార్ అనే బిరుదు దక్కిం చుకున్నారు. అలా శివ శంకర వర ప్రసాద్ పరిశ్రమలో చిరంజీవిగా, మెగాస్టార్ గా ఎదిగారు. 157లో శివ శంకర వర ప్రసాద్ వాస్తవ పేరునే పెట్టే సాహసం అనీల్ చేసాడంటే? దాని వెనుక బలమైన రీజన్ ఉంటుంది. కెమెరా వెనుక చిరంజీవి ఎలా ఉంటారు? అన్నది పాత్రలో జోడించి ఉంటారని సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. చిరంజీవి రియల్ క్యారక్టరైజేషన్ కూడా ఇందులో ఉంటుందంటున్నారు. చిరంజీవి నుంచి అనుమతి వచ్చాకే ఆయన వాస్తవ పేరు పాత్రకు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమా టైటిల్ పై ఆసక్తి నెలకోంది. అనీల్ సినిమా టైటిల్స్ కూడా క్యాచీగా ఉంటాయి. స్టోరీనే బట్టే టైటిల్ పెడుతుంటాడు.

## కుబేర గోల.. ఫ్యాన్స్ కోపాన్ని చిటికెలో తగ్గించేశారు



జూన్ 20న పాన్ ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతున్న ధనుష్ %-% నాగార్జున కాంబో చిత్రం కుబేరా ఓ చిన్న సంఘటనతో సోషల్ మీడియాలో పెద్ద హంగామా రేపింది. టాలెంటెడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. కానీ మే 25న విడుదలయ్యే టీజర్‌కి సంబంధించిన ప్రకటనలో తలెత్తిన చిన్న అపోహ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ పోస్టర్‌తోనే ఈ గందరగోళం మొదలైంది. కుబేరా చిత్ర యూనిట్ మే 23న టీజర్ రిలీజ్ డేట్ ప్రకటించగా.. ఆ పోస్టర్‌లో నాగార్జున ఒక్కరే కనిపించడం ధనుష్ ఫ్యాన్స్‌కి నచ్చలేదు. వెంటనే సోషల్ మీడియాలో /kubera-boycott- అనే హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ మొదలైంది. ధనుష్‌ను తప్పించి నాగార్జునను మాత్రమే హైలైట్ చేయడంపై అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కుబేరా టీమ్ అసలైన ఉద్దేశం కొద్దిసేపటికే బయటపడింది. నాగార్జున సినీ రంగ ప్రవేశానికి 39 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన్ను ప్రత్యేకంగా హైలైట్ చేయడమే ఆ పోస్టర్ ఉద్దేశమని వెల్లడైంది. దీని వెంటనే..

20 నిమిషాల్లోనే ధనుష్ పాత్రను హైలైట్ చేసే మరో టీజర్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ధనుష్ ఫ్యాన్స్ కోపాన్ని చల్లార్చే విధంగా స్పందించారు మేకర్స్. ఈ వివరణతో ధనుష్ ఫ్యాన్స్ కూడా శాంతించారు. బహుశా మేకర్స్ ముందుగా ప్లాన్ చేసిన విధంగా ఒక్కొక్కరి క్యారెక్టర్ పోస్టర్‌ల ద్వారా టీజర్‌ను ప్రమోట్ చేయాలనుకున్నారని అర్థమవుతోంది. కానీ అభిమానులు ముందుగా దాని వెనుక ఉద్దేశాన్ని అర్థం చేసుకోకపోవడంతో ఈ అపోహకు దారి తీసింది. ఇలాంటివి గతంలో కూడా అనేకసార్లు చోటు చేసుకున్నాయి.

స్టార్ హీరోలకు సంబంధించిన సినిమాల్లో అభిమానుల మధ్య ఈ తరహా పొరపాట్లు సర్వసాధారణమే. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో నిమిషాల వ్యవధిల్లో ట్రెండ్‌లు మారిపోతుంటాయి. అయితే, మేకర్స్ స్పందన త్వరగా వచ్చినందున ఈ వివాదం పెద్దగా కొనసాగకుండా ముగిసింది. ఇక మే 25న రాబోతున్న కుబేరా టీజర్ పై భారీగా అంచనాలున్నాయి. సినిమా లుక్, కంటెంట్, మ్యూజిక్ అన్నీ కొత్తగా ఉండబోతున్నాయని టాక్. నాగార్జున పాత్రలో కొత్తదనం ఉంటుందని ఇప్పటికే టీజర్ పోస్టర్ సూచిస్తోంది. ధనుష్ అభిమానులు కూడా వెంటనే మద్దతు ప్రకటించడంతో, ఈ సినిమా ప్రమోషన్‌కు మించిన హైప్ కలిగించిందనే చెప్పాలి. త్వరలో టీజర్ విడుదలవుతుండగా.. సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559